## బిజెపిలో చేరిన క్రికెటర్ జడేజా

గాంధీనగర్,సెప్టెంబర్5 నిజం చెపుతాం న్యూస్
ఇండియన్ స్టార్ క్రికెటర్ రవీంద్ర జడేజా గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. అందుకు సంబంధించిన ఫొటోను ఆయన భార్య, బీజేపీ ఎమ్మెల్యే రివాబా జడేజా సోషల్ మీడియాలో షేర్ చేశారు. తనతోపాటు తన భర్త రవీంద్ర జడేజా బీజేపీలో సభ్యత్వ నమోదు కార్డు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. 2019లో రివాబా బీజేపీ చేరారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



**ప్లాట్ డాక్యుమెంట్ దొరికినచో ఇవ్వాలని విజ్ఞప్తి**

వనపర్తి పట్టణానికి చెందిన పి రవికుమార్ శెట్టి తండ్రి పేరు పి లక్ష్మయ్య శెట్టి గారికి చెందిన డాక్యుమెంట్ నెంబర్ 2054/90 వనపర్తి కొత్త బస్టాండ్ ఆవరణంలో మిస్ అయినది ఎవరికైనా దొరికినచో నా యొక్క ఫోన్ నెంబర్ 9010702688 కు తెలియపరచాలని మిమ్ములని విజ్ఞప్తి చేస్తున్నాను.



సూర్యాపేట | శుక్రవారం | 06-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 194 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ప్రపంచ గతిని మార్చేస్తున్న సరికొత్త ఆవిష్కరణలు

- ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో ప్రపంచమే మారుతోంది
- కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో పెను మార్పులు
- ఎఐతో సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం
- 'గ్లోబల్ ఏఐ' సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్,సెప్టెంబర్5 నిజం చెపుతాం న్యూస్
సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. రైల్ ఇంజిన్, టీవీ, కెమెరాతో ప్రారంభమైన ఆవిష్కరణలు ఇప్పుడు ఆర్టిఫీషియల్ దాకా వచ్చాయిన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోంది.. ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఎఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పెట్టబడి దారులను ఆహ్వానిస్తున్నామనం ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎఐ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం అన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏఐ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను ఇందులో పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐలో పూర్తిగా పట్టు సాధించబోతున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏటా అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీప్‌ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని చెప్పారు.

ప్రపంచ స్థాయి యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నా మని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ఏఐ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని వివరించారు. రాబోయే రెండు రోజులు హెచ్ఐసీసీ వేదికగా ఏఐ పైనా చర్చలు, సెమినార్లు ఉంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ డెవలప్‌మెంట్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని శ్రీధర్ బాబు అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం చేయొద్దని ఆయన సూచించారు. హైదరాబాద్ లో 200 ఎకరాలు కేటాయించి ఏఐ సిటీని ఏర్పాటు చేస్తాము. రాబోయే మూడేళ్లల్లో గ్లోబల్ ఏఐ హబ్ గా హైదరాబాద్ అవతరిస్తుందని మంత్రి అన్నారు. ఏఐ పెట్టుబడులకు ఇండియా గమ్యస్థానంగా ఉందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులైన 2వేల మంది ఏఐ నిపుణులు సదస్సుకు వచ్చారు.



# మరోమారు రంగంలోకి దిగిన బాబు

**ఏలూరు, బుడమేరు కాల్వల పరిశీలన**

విజయవాడ,సెప్టెంబర్5(( నిజం చెపుతాం న్యూస్ )
నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు మరోసారి పర్యటించారు. ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వ, బుడమేరు ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బల్లకట్టుపై బుడమేరు దాటి ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో పనులపై అధికారులతో ఆయన చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

కాగా... భారీ వర్షాలు, వరదలతో ఏపీలో పరిస్థితి దారుణంగా ఉంది. విజయవాడలో అనేక ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యారు. ముంపుకు గురైన ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వివిధ రకాలుగా వరద బాధితులు ఆహారం, మంచి నీరు, మందులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పడవలు, హెలీకాప్టర్లు, డ్రోన్ల సాయంతో కాలనీల్లో బాధితులకు భోజనాన్ని సరఫరా చేస్తున్నారు. మరోవైపు బుడమేరు వరద నుంచి ఇప్పుడిప్పుడు బెజవాడ వాసులు కాస్త కోలుకుంటున్నారు. వరద తగ్గుముఖం పట్టడంతో బాధితులు ముంపు ప్రాంతాల్లో భారీ ఎత్తున సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. నిన్న ఉదయానికి నాటికి రెండు నుంచి మూడు

అడుగుల మేర సింగ్‌నగర్ దూర ప్రాంతాల్లో వరద మట్టం తగ్గింది. దీంతో గత మూడు రోజులుగా బిక్కుబిక్కుమంటూ గడిపిన వరద బాధితులు బయటకు వచ్చేశారు. సింగ్‌నగర్ నుంచి దూరప్రాంతాలైన కండ్రిక, ఆంధ్రప్రభ కాలనీ, రాజీవ్‌నగర్, ప్రకాష్‌నగర్, ఎల్‌బీఎస్ నగర్, రాధానగర్, డాబాకొట్లు సెంటర్, ఇందిరానాయక్ నగర్, పైపులరోడ్డు, తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా వరద బాధితులు సురక్షిత ప్రాంతాలకు పోటెత్తారు. కాగా... బాధితుల తరలింపు తక్కువగా ఉండటం వల్ల అగ్నిమాపక శకటాలు తమ పనులు నిర్వహించలేకపోయాయి. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకుల పంపిన ట్రాక్టర్లు బాధితుల రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

# శివాజీ విగ్రహ తయారీలో అవినీతి

**అందుకే కూలిందన్న రాహుల్**



పుణె,సెప్టెంబర్5నిజం చెపుతాం న్యూస్ ))
మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ విగ్రహం కూలడానికి కారణం విగ్రహం తయారీలో శిల్పి అవినీతి ఉందని కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకుడు పతంగ్ రావు కదం విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు మహారాష్ట్రలోని సాంగ్లీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతేకాక పెద్ద నోట్ల రద్దు(డీ మానిటైజేషన్), తప్పుడు పద్ధతిలో జిఎస్ టి అమలు చేయడంపై కూడా ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలన్నారు. సింధుదుర్గ్ లోని రాజ్ కోట్ కోట వద్ద శివాజీ విగ్రహం కూలిపోయింది. ప్రధాని మోడీ గత వారం మహారాష్ట్ర సందర్శించి క్షమాపణలు కూడా కోరారు. 'మహారాష్ట్ర చక్రవర్తి మా ఆరాధ్య దైవం' అని కూడా అన్నారు. 35 అడుగుల శివాజీ విగ్రహాన్ని మోడీ గత ఏడాది డిసెంబర్ 4న ఆవిష్కరించారు. కానీ ఆ విగ్రహం ఆగస్టు 26న కూలిపోయింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ ' ప్రధాని మోడీ కేవలం మహారాష్ట్ర రాజుకే కాదు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి క్షమాపణలు చెప్పాలి' అన్నారు. 'ప్రధాని పెద్ద కాంట్రాక్టులను కొంత మంది పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్నందుకు, పెద్ద నోట్లను రద్దు చేసినందుకు(డీమోనిటైజేషన్), తప్పుడు జిఎస్ టి విధానం అవలంబించినందుకు, దానివల్ల చిన్న, మధ్య తరహా వ్యాపారులు దెబ్బతినడమేకాక, తద్వారా నిరుద్యోగం పెరిగినందుకు ప్రధాని క్షమాపణలు చెప్పాలి' అని రాహుల్ గాంధీ అనక్నారు. కోట్ల కొద్ది రూపాయల రుణ మాఫీ బడా పారిశ్రామిక వేత్తలకు చేస్తూ, రైతులకు రుణమాఫీ చేయకపోవడంపై కూడా విమర్శించారు.

# ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దుల్లో మరో ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోలను మతమార్చిన పోలీసులు**

భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్5((నిజం చెపుతాం న్యూస్ ))
ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని ప్రాంతాలు తుపాకీ మోతలతో దద్దరిల్లిపోతోంది. దంతెవాడ ఎన్కౌంటర్ మరువక ముందే ములుగు జిల్లా సరిహద్దుల్లో మరో ఎన్కౌంటర్ జరిగింది. ములుగు, కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్కౌం టర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ములుగు జిల్లా సరిహద్దు దామెర తొడుగు అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావో యిస్టులు మృతి చెందగా... మరి కొందరు గాయపడినట్టు తెలుస్తోంది. ఎదురు కాల్పుల ఘటనలో ఆరుగురు మావోయి స్టులు మృతిచెం దారు. కరకగూడెం మండలం రఘునాథపా లెం సమీ పంలోని అటవీ ప్రాంతంలో పోలీసులు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

# కేజీవ్రాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- తీర్పును 10కి వాయిదా వేసిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(నిజం చెపుతాం న్యూస్ ))
ఢిల్లీ మద్యం విధానంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌తోపాటు తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ.. దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవాల్ దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అనంతరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి సుప్రీంకోర్టు ధర్మాసనంరిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తన ను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవా ల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.

# భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది

- వరద బాధితులకు ఉడతా భక్తిగా సహాయం
- బాధితులకు సరకులు పంపిణీ
- వాహనాలకు హరీష్ రావు జెండా




సిద్దిపేట,సెప్టెంబర్5 నిజం చెపుతాం న్యూస్ ))
ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, వరద బాధితులకు సిద్దిపేట నుంచి ఉడత భక్తిగా సహాయం చేస్తున్నామని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అని అందరూ ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయం వద్ద ఖమ్మం వరద బాధితులకు సరకులు పంపే వాహనాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. సహాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుందని, ముందుగా ప్రభుత్వం మేలుకుంటే రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుందని, ముందుగా ప్రభుత్వం మేలుకుంటే మరింత ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండేదని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంపిలు, ఎంఎల్ సిల నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ తరహాలో బిజెపి, మిగతా పార్టీల నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. తాము వరద బాధితులకు సహాయం చేయడానికి ఖమ్మం వెళ్తే తమపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడంతో పాటు కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. వరద బాధితులు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తిపోశారని, సిఎం రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హరీష్ రావు హెచ్చరించారు. బిఆర్ఎస్ కు వస్తున్న స్పందన ను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు దాడులకు తెగపడ్డారని ధ్వజమెత్తారు.

# నిండుకుండలా నిజాంసాగర్ జలాశయం

**మూడు గేట్లు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటి విడుదల**

కామారెడ్డి,సెప్టెంబర్5( నిజం చెపుతాం న్యూస్ )
కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో భారీగా వరద అక్కడికి చేరుతోంది. దీంతో మూడు గేట్లు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు. ఈ మేరకు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1,405 అడుగులు. ప్రస్తుతం 1,404 అడుగులకు చేరుకుంది. దీంతో మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు భారీ వరద కొనసాగుతున్నది. ఎగువ మహారాష్ట్ర, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ఎస్సారెస్పీకి భారీగా వరద వస్తోంది. ప్రస్తుతం 2 లక్షల 25 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండడంతో 3లక్ష 24వేల క్యూసెక్కుల ఔట్ ఎ÷-లోను 41 వరద గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు. ఎస్సారెస్పీలో గరిష్ఠ నీటిమట్టం 1,091 అడుగులు కాగా 1,089 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 73.458 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కాగా, భారీ వర్షాల నేపపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. నవీపేట మండలంలోని మిట్టాపూర్ శివారులోని వందలాది ఎకరాల పంట నీట మునిగింది. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ముంచెత్తడంతో వరి పైర్లు పూర్తిగా మునిగి పోయాయి. మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద పోటెత్తింది. మండలంలోని యంచ, నందిగామ, మిట్టాపూర్, కోస్లీ,బినోలా తదితర గ్రామాలకు చెందిన పంట పొలాలను శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ముంచెత్తింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## మత్తు పదార్థాలకు,బానిసలు కాకుండా యువతలో మార్పు రావాలి



మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 5(నిజం చెపుతాం):ఇప్పుడు ఉన్న సమాజంలో కొంతమంది యువతి యువకులు మత్తు పదార్థాలకు మద్యానికి బానిసలుగా మారుతూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.మత్తు పదార్థాలకు బానిసలుగా మారి బైకులు నడిపి ప్రమాదాలకు గురై వారి కుటుంబాలకు మనోవేదన మిగులుస్తున్నారు.మత్తులో నేర ప్రవృత్తి వైపు ఆలోచనలు చేస్తూ నేరాలకు పాల్పడుతూ వారి కుటుంబాలను వ్యవస్థను కలుషితం చేస్తున్నారు.ఈ పరిస్థితి నుండి యువత మార్పు చెందాలంటే మెడికల్ చెక్ అప్ చేయడం ద్వారా ప్రతి విద్యార్థిని విద్యార్థి చెడు అలవాట్ల వైపుకు వెళ్లకుండా నిరోధించడానికి అవకాశం ఉంటుంది.తల్లితండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. చిన్నప్పటి నుండి స్కూళ్లలో మత్తు పదార్థాల పట్ల అవగాహన కార్యక్రమాలు తీసుకోవాలని తెలియజేశారు.

## సర్దార్ పాపన్న విగ్రహా ఆవిష్కరణ



-విగ్రహావిష్కరలో పాల్గొన్న ఎజేఆర్

వలిగొండ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 3,50,000/- రూపాయలతో సొంత నిధులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం మరియు నిర్మాణం పూర్తి ఖర్చులతో నిర్మించి గురువారం విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల మరియు బహుజనుల చక్రవర్తి అయిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి దాతగా నన్ను అడగడం జరిగిందని, దానికి నేను అంగీకరించి విగ్రహానికి అయ్యే ఖర్చు మొత్తం భరిస్తానని పహిల్వాన్ పురం గ్రామ గౌడ కులస్తులకు హామీ ఇచ్చి నిర్మాణం పూర్తి చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా నన్ను ఆహ్వానించినందుకు పహిల్వాన్ పురం గ్రామ గౌడ కులస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. మునుముందు పహిల్వాన్ పురం గ్రామంలో ఏ కార్యక్రమానికైనా తన వంతు బాధ్యతగా సహకారానికి ముందుంటానని ఆయన అన్నారు. గతంలో గ్రామంలో పేద కుటుంబాల తల్లిదండ్రుల కూతుళ్ళ వివాహానానికి కావలసిన సహాయాన్ని అందించానని, అదేవిధంగా గ్రామంలో పేద ప్రజలు ఎవరు మరణించిన వారికి తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తూ వస్తున్నానని మునుముందు మీ సహకారంతో ఇదేవిధంగా గ్రామ ప్రజలకు సహకారాన్ని అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైల్వాన్ పురం గ్రామ గౌడ సంఘం పెద్దలు, గౌడ యువసేన, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లేని రైతుల రుణమాఫీ లబ్ధిదారుల జాబితా కార్యక్రమం



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 5, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మహ్మదాబాద్ గ్రామంలోని రైతు వేదిక భవనంలో రేషన్ కార్డు లేనందున రైతు రుణమాఫీ ఆగిపోయిన రైతులకు రుణమాఫీ చేసే జాబితా కార్యక్రమం వ్యవసాయ అధికారి ఎస్ పావని,ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఈ,శివకుమార్ గ్రామ సెక్రటరీ అమరేందర్ కాంగ్రెస్ పార్టీ క్రమ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్,రైతులు,తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం



చిమిర్యాల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 5 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన దండుగుల అనూష,భర్త వంశీ కృష్ణ కు 36,000,ముప్పై ఆరు వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి,సహకారంతో చెక్కులను చిమిర్యాల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి రాములు,సుర్వి ముత్యాలు,మొగుదాల నరేష్,సుర్వి రాజు,సుర్వి నరేష్,వర్కల శ్రీకాంత్,మల్లేపల్లి సాయి,దండుగుల వెంకటేష్,తరుణ్ ,గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

## వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



వలిగొండ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం జిల్లా అదనపు పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎం మనోహర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కె. రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి లోని లాబ్, ఫార్మసీ, వ్యాక్సిన్ స్టోరేజ్, రికార్డులు అన్నీ తనిఖీ చేసారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశాలతో రివ్యూ నిర్వహించారు. అదేవిధంగా అరూర్ మరియు వెల్వర్తి ఏఏఎం లను సందర్శించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పి హెచ్ సి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్ర్యమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసిద్ధ్, అనురాధ, రమేష్, ప్రవీణ్, మరియమ్మ, రేణుక, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు మరియు ఆశాలు పాల్గొన్నారు.

## రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి




వలిగొండ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామ మధిర ఎర్రకాలువ గ్రామంలో రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం గ్రామ ప్రజలు స్థానిక తహశీల్దార్ కే శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముక్కెర లింగస్వామి మాట్లాడుతూ రేషన్ బియ్యం కోసం ఎర్రకాలువ గ్రామం నుండి దుప్పల్లి గ్రామం వరకు వెళ్ళుటకు రోడ్డు సరిగా లేక మూడు కిలోమీటర్ల దూరం వెళ్లలేక గ్రామ ప్రజలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, గ్రామంలో రేషన్ కేంద్రాన్ని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కెర ముత్తయ్య, ఎలుగు యాదయ్య, ఎలుగు మదార్, కీసరి యాదయ్య, కీసరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్ జాతి నిర్మాతలు



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 5(నిజం చెపుతాం న్యూస్)

విద్యార్థుల భవిష్యతును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కొనియాడదగినదని, వారి ఉజ్జ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు దిక్సూచిలాంటివారని కె.యన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి అన్నారు. కళాశాలలో జరిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఐ.క్యు.ఎ.సి., ఎన్.ఎస్.ఎస్. మరియు ఎన్.సి.సి. శాఖల ఆధ్వర్యంలో నిర్వహింపబడిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ జాతి నిర్మాతలని, వారు బాధ్యతాయుతంగా ప్రవర్తి%శీ%చినపుడే దేశం పురోభివృద్ధి దిశగా పయనిస్తుందని, కనుక విద్యార్థులు తమ తమ బాధ్యతలను గుర్తెరిగి నడుచుకోవాలని సూచించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన అనంతరం జరిగిన ఈ కార్యక్రమ0లో సీనియర్ అధ్యాపకులు వెంకట రమణ, నాక్ సమన్వయకర్త నాగరాజు, ఎన్.ఎస్.ఎస్. అధికారులు శివకృష్ణ, రవిందర్, ఎన్.సి.సి. సి.టి.ఓ. నరేష్ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ హెూదా.. విధుల్లో చేరిన ఐఏఎస్ అధికారి నారాయణన్



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం న్యూస్)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కు ప్రభుత్వం సబ్ కలెక్టర్ హెూదాను కల్పించింది. జూన్ 16వ తేదీన సబ్ కలెక్టర్ హెూదా కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 15 రెవిన్యూ డివిజన్లకు సబ్ కలెక్టర్ హెూదాలు కల్పించారు. అందులో భాగంగా మిర్యాలగూడ కు కూడా సబ్ కలెక్టర్ హెూదా కల్పించారు.రాష్ట్రంలో సబ్ కలెక్టర్ హెూదా కల్పించిన రెవెన్యూ డివిజన్ లలో మిర్యాలగూడతో పాటు ఉట్నూరు, భద్రాచలం, కాటారం, కామారెడ్డి, బాన్సువాడ, కల్లూరు, కాగజ్ నగర్, బెల్లంపల్లి, అచ్చంపేట, దేవరకొండ, బోధన్, బైంసా, నారాయణఖేడ్, తాండూరుఉన్నాయి.

### సబ్ కలెక్టర్ గా విధుల్లో చేరిన ఐఏఎస్ అధికారి :

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఐఏఎస్ అధికారి నారాయణన్ అమిత్ గురువారం విధుల్లో చేరారు. ఇంతకాలం పాటు ఆర్డిఓ గా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరావు రిలీవ్ అయ్యారు. నూతనంగా సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణన్ అమిత్ కు స్థానిక ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన బి ఎల్ ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో 17వ వార్డు హౌసింగ్ బోర్డ్ కు చెందిన లబ్ధిదారులు డొంగరి నాగమణి, మహమ్మద్ రఫీ, మహమ్మద్ సలీం లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, 17వ వార్డ్ కౌన్సిలర్ లావూరి రవి నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర నాగు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మానవ హక్కుల వేదిక సుబ్బారావు సార్‌కు ఘన సన్మానం

మిర్యాలగూడ ప్రతినిధి, సెప్టెంబర్ 5(నిజం చెపుతాం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలో ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని మానవ హక్కుల వేదిక సుబ్బారావు సార్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ కౌన్సిలర్ ఖాదర్, బీసీ సంఘం జేఏసీ కో కన్వీనర్ దాశరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్, భిక్షం వీరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుబ్బారావు సార్ గారు మాట్లాడుతూ, “ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా ఉంటారు. విద్యార్థులను నైపుణ్యంతో మాత్రమే కాకుండా, నైతిక విలువలతో కూడా మలచడం ఉపాధ్యాయుల భాద్యత,” అని ఉద్బోధించారు. ఉపాధ్యాయుల కృషి, వారి త్యాగం సామాన్యుల జీవితాలను గొప్పగా మార్చగలదని గుర్తుచేశారు.

కార్యక్రమంలో సుభాషణాలు, పుష్పగుచ్చాలు అందించి సుబ్బారావు సార్ గారిని సత్కరించడం జరిగింది. అందరికీ ఉపాధ్యాయుల పాత్ర గురించి మరింత అవగాహన కలిగించడంలో ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## విద్యార్థులకు స్థాయి పెంచేల కృషి చేసిన వారికి సన్మానం



తరాలు మారిన ఉపాద్యాయ దశ మారదు...

కష్ట జీవిగా ముందడుగు వేయడం అభినందనీయం..

ఆలేరు సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)

విద్యార్దులు ఏ స్థాయి లో ఉన్న ఉపాద్యాయులను మరవద్దని దివిజ ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశీ రెడ్డి అన్నారు.ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నాడు పలు రంగాలలో కృషి చేస్తున్న వారిని సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వభారతి విద్యాలయం నిర్వాహకులు బాపు రెడ్డి,రమాదేవిలను పూర్వ విద్యార్థులు సన్మానించడంతో వారు సంతోషించారు.విద్యార్థి దశ నుండి కుటుంబాన్ని పోషిస్తూ ముందుకు సాగిన గురువులను గుర్తుంచుకోవడం అభినందనీయం అన్నారు.విద్యార్థుల కోసం శ్రమించిన వారిని ఎన్నడూ గురువులను మరవమన్నారు. విద్యార్థుల కోసం గరువుల జీవితాన్ని త్యాగం చేయడానికి సమయం కేటాయిస్తారని గుర్తుచేశారు. మైండ్ ట్రీ అకాడమీ నిర్వాహకులు గంగదారి శ్రావణ్ కుమార్ విద్యార్థుల కోసం ట్యూషన్ కు చెబుతూ నవోదయ, గురుకులం, పాలిటెక్నిక్ తరగతులు నిర్వహించడం తో ఎంతో మంచి ర్యాంకులు సాధించి ఎన్నో సీట్లు సాధించారని అన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో ఎందరినో విద్యార్థులను తయారుచేసిన చింతకింది కృష్ణ ప్రస్తుతం కూడా విద్యా వ్యవస్థలోనే కొనసాగుతూ జర్నలిజంలో సేవలందిస్తున్నారు.సమాజ శ్రేయస్సు కోసం పాటలు వార్తలు వ్యాసాల రూపంలో ఎంతగానో శ్రమించారు.సమస్యలను ప్రశ్నించేతత్వంగా పరిష్కారం కోసం నిత్యం అడుగులు వేస్తూ ముందుకెళ్తున్న కృష్ణ పోరాట పటిమకు నిదర్శనమని కొనియాడారు.నాళం అయ్యప్ప విద్యార్దులను తీర్చిదిద్దడానికి కొన్ని సంవత్సరాల నుండి ట్యూషన్ చెబుతూనే ఎన్నో చోట్ల ఉద్యోగాలు చేసిన తృప్తి లేక ఆలేరు పై మమకారంతో వెంకట రమణ కళశాల స్థాపించి, పన్నెండు సంవత్సరాల నుండి విద్యార్థుల కోసం స్థానికంగా ఉండి క్రమశిక్షణ గల లెక్చరర్‌లను తీసుకుని ఆలేరు అంటేనే రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు తేవడం జరిగింది. ఇంటర్ తో పాటు ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర రంగాలలో రాణించేలా శిక్షణ ఇవ్వడం గర్వించదగిన విషయం అన్నారు.వంశీరెడ్డితో కలిసి పడకంటి సందీప్ ఆనాటి గురువులకు సన్మానించారు.

## .శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



(తిరుమలగిరి సాగర్) కాన్స్టెన్సీ ఇంచార్జ్ సెప్టెంబర్ 5 (నిజం చెప్తాం న్యూస్)

నల్లగొండ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు ఆర్చాల బావి అంగన్వాడీ కేంద్రంలో బాల బాలికలకు పలకలు కాపీలు పెన్సిల్లు ఇవ్వడం జరిగింది అనంతరం అంగన్వాడి టీచర్ ఎండి కుషిత బేగం మరియు అంగన్వాడి ఆయా సైదమ్మ గారికి శాలువాలతో సన్మానించి మెమొంటోలు బహుకరించడం జరిగింది యొక్క కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షులు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ గారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ ముఖ్య సలహాదారుడు రుద్రాక్షి నరసింహ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ కార్యదర్శి మాద సైదులు ఆశా వర్కర్ సరిత తదితరులు పాల్గొని గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కొత్త సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ కి శుభాభినందనలు-అర్జున్ ,గౌస్



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 5(నిజం చెపుతాం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో కొత్త సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నారాయణ అమిత్ గారిని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మడబోయిన అర్జున్ గారు కలిసి శుభాభినందనలు తెలిపారు. ఆయనతో పాటు, మిర్యాలగూడ మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ గారు పుష్పగుచ్ఛం అందించి ఆయనకు శుభాభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నుంచి వచ్చిన ఈ శుభాకాంక్షలు కొత్త సబ్ కలెక్టర్ గారికి మరింత ప్రోత్సాహం అందజేశాయి.

## భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఎకరాకు 50000 లు ఇవ్వాలి




జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్

ఆలేరు సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో సి.పీ.ఐ (ఎం) మండల పార్టీ సమావేశం సూదగాని సత్య రాజయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశననికి జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు మాటూరి బాలరాజు హాజరై మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి ,వరి వాణిజ్య పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లినదనీ, భారీ వర్షాల వలన రైతాంగం తీవ్రంగా నష్ట పోయారని,నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పంట నష్టంని అంచనావేసి బాధిత రైతులకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని కోరారు.అలాగే ఆలేరు మండలంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని,ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయాలని అన్నారు.ఆలేరు పెద్ద వాగు బ్రిడ్జిని వెడల్పు చేయాలని, రుణమాఫీ కానీ రైతులకు షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి పెన్షన్స్,కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని, అలాగే పెండింగ్లో ఉన్నటువంటి ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని,ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎన్నికల ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు,నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, కేతావత్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కొరకై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి కి వినతిపత్రం జాజుల లింగం గౌడ్




మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం న్యూస్)

1. లినివేదిక ఉద్దేశ్యంలి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరాన్ని వివరించే ఉద్దేశ్యంతో జాజుల లింగం గౌడ్ ఈ రోజు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

2. లిబీసీల అభివృద్ధిలి: బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు అందించడం వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కీలకమైనది. ఈ రిజర్వేషన్లు ద్వారా వారు ప్రాధాన్యతనిచ్చిన స్థానిక సంస్థల, ముఖ్యంగా గ్రామ పంచాయతీలలో మరియు మున్సిపాలిటీలలో మరింత భాగస్వామ్యాన్ని పొందగలుగుతారు.

3. లిసామాజిక సమీకరణలి: రిజర్వేషన్ల వల్ల బీసీలు సమాజంలో శక్తివంతమైన పాత్ర పోషించగలుగుతారు. ఇది వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో నాణ్యతా సేవలు అందించడంలో సహాయపడుతుంది.

4. లిఅభివృద్ధి అవకాశాలులి: రిజర్వేషన్ల ద్వారా, బీసీలు స్థానిక ఎన్నికల్లో మెరుగైన ప్రాతినిధ్యం పొందగలుగుతారు. ఈ ప్రాతినిధ్యం ద్వారా, వారు స్థానిక సమస్యలను పరిష్కరించడంలో, అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించగలరు. ఈ విధానాన్ని అమలు చేసేంతవరకు, బీసీలకు సమాన అవకాశాలు కల్పించేందుకు మరియు వారి అభివృద్ధి కోసం సక్రమమైన దశలను చేపట్టడానికి ప్రభుత్వం పట్ల నమ్మకం పెరగాలి. దీని ద్వారా, స్థానిక సంస్థల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నడుస్తాయని ఆశించవచ్చు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించటం ద్వారా, సమాజంలోని ఆర్థిక, సామాజిక అసమానతలను తగ్గించడానికి, మరియు వారు మరింత సమర్థవంతంగా అభివృద్ధి చెందడానికి నూతన అవకాశాలను అందించవచ్చు.

## వెల్వర్తి ఆరోగ్య ఉప కేంద్రం ఆకస్మిక తనిఖీ



వలిగొండ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో గల ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్, జిల్లా ఇమ్యునైజేషన్ డాక్టర్ రామకృష్ణారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఉపకేంద్రంలో రోగులకు అందుతున్న సదుపాయాల పైన రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసిద్ధి, డాక్టర్ అనూష, ఏఎన్ఎంలు సాలమ్మ, ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ జానకి రాములు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాధన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు




సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

పాఠశాల కరస్పాండెంట్ జిట్ట ధనాప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్టానిక సాధన ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఉద్దేశించి సాధన ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జిట్ట ధనాప్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అని,గురువులంటే టార్చర్ కాదు,మంచి ఫ్యూచర్ ని ఇచ్చే టార్చ్ బెర్రర్స్ అని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత మాట్లాడుతూ...గురువు తరువు లాంటివారు,తరువు,తపమెప్పుడు ఇతరుల కొరకే గురువు గుబులెప్పుడు శిష్యులకొరకే,ఫలాలను పంచి,తృప్తి చెందడమే తరువుకెరక అని అదే విధంగా ఉపాధ్యాయుల కూడా విద్యను పంచి తృప్తి చెందుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి,మలిపెద్ది వెంకట్ రెడ్డి,స్వప్న,భవాని తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జాంబవ మహాసేన



రామన్నపేట సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి కిష్టయ్య గత నెల 24న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం మృతుని కుటుంబానికి 14000/-రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన నీర్నెముల గ్రామానికి చెందిన జాంబవ మహాసేన సభ్యులు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవి, నోముల సుదర్శన్, నోముల మల్లేష్, నోముల లింగయ్య, నోముల విష్ణు, చిప్పలపల్లి ఉపేందర్, చిప్పలపల్లి నరసింహ, నోముల థామస్, చిప్పలపల్లి చింటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం నల్గొండలో ఘనంగా నిర్వహణ



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్న నల్గొండ జిల్లా కేంద్రంలో ఈరోజు నల్గొండ జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆర్ %డ% బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా, జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



-కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు ఒక వరం

-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని దేవి శ్రీ గార్డెన్ లో మండల వ్యాప్తంగా మంజూరు అయిన 118 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఆయన పంపిణి చేసి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగ పడుతుందని, ఈ పథకం వారికి ఒక వరం లాంటిది అని ఆయన అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు 38 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బెలిద నాగేశ్వర్, పలుసం సతీష్, గంగాపురం దైవాధీనం తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల స్వాగత వేడుకల సంబరాలు మరియు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్ నందు విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కరస్పాండెంట్ మల్లికార్జున ప్రిన్సిపాల్ బర్ల బిక్షం పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని బీర్ల ఐలయ్య చేతుల మీదుగా నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...గురుపూజోత్సవము రోజు మీరు ఫ్రెషర్స్ పార్టీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది గురుపూజోత్సవము అంటే తల్లిదండ్రులు గురువుల తర్వాతనే ఎవరైనా మనకు జీవితంలో దేవుని కంటే కూడా గురువుకే ఎక్కువ గౌరవం ఉంటుంది. గురువులు చెప్పిన మాట విని మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలి. మీకు మీ పేరెంట్స్ కి మీ తల్లిదండ్రులకి మీ కాలేజీకి మీ గురువులకు గొప్ప పేరు తీసుకురావాలి అని తెలియజేశారు. విజ్ఞాన ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు వారి లక్ష్యాన్ని నిర్ణయించుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతామని అంతేకాకుండా ఒక ప్రణాళికతో విద్యార్థి దశ నుండి కష్టపడి కాకుండా ఇష్టపడి లక్ష్యాన్ని చేరుకోవాలి అని అన్నారు. కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి వారి విద్యార్థి దశని చక్కగా మలుచుకొవాళ్లని అన్నారు.ప్రిన్సిపల్ బర్ల బిక్షం మాట్లాడుతూ.. ప్రతి విద్యా సంవత్సరం మా విజ్ఞాన కళాశాల రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని ప్రతి సంవత్సరం అలాగే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజు, నరేందర్,నరసింహ, వెంకటేష్,వెంకట్ పాల్గొన్నారు.విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చోల్లేడులో గంగాదేవి బోనాల పండుగ



మునుగోడు సెప్టెంబర్ 05 (నిజం చెబుతాం): మునుగోడు మండలంలో చొల్లెడు గ్రామంలోని గురువారం గంగమ్మ దేవి బోనాల పండగ ఆత్మీయత లో అమ్మ దీవెనలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. గ్రామంలో డప్పు చప్పులతో వాయిదాల నడుమ మహిళలు బోనాలతో ఊరు ఊర కలిసి ఊరేగింపుగా తరలివెళ్లి గంగమ్మ తల్లికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొంది విజయవంతం చేయడం జరిగింది...

## "సెప్టెంబర్ 10న తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవాలి"



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర రజక సంఘల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 10వ తేదిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని తెలంగాణ ప్రజలందరూ ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డెబోయిన శ్రీధర్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాడి పెత్తందారి వ్యవస్థను రూపుమాపిన తెలంగాణా తల్లి నా చాకలి అయిలమ్మ అని కొనియడారు. ఈనాటి తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఆమె స్ఫూర్తితోనే సాధించుకున్నామని ఐలమ్మ వర్ధంతినీ గ్రామ మండల జిల్లా కేంద్రాల్లో ప్రజలంతా వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు.

## శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ అంతర్జాతీయ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



సూర్యాపేట్ ప్రతినిధి సెప్టెంబర్ 5 నిజం చెపుతా%శీ% న్యూస్

చివ్వెంలా మండలం ఉండ్రుగొండ సమీపంలోని స్వామినారాయణ్ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యపాద్ మంత్ర స్వరూప్ దాస్ జి స్వామీజీ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ ఆనంద్ డైరెక్టర్ హార్దిక్ పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ ఆనంద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో ఉన్నటువంటి అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులను వెలిగించేవాడని విద్యార్థులను క్రమశిక్షణతో నడిపిస్తూ మాతృభాష మాధుర్యాన్ని చవిచూపిస్తూ తెలుగులోని వెలుగును అందిస్తూ పిల్లల సేవలో నా జీవితం ధన్యమని భావిస్తూ తల్లిలా లాలిస్తూ తండ్రిలా రక్షిస్తూ మిత్రుల చేరదీసి ఆప్తునిలా ఆదరించే వారే ఉపాధ్యాయులని తెలియజేశారు అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువా బహుమతులతో సత్కరించడం జరిగింది.

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం...



నేరేడుచర్ల 5(నిజం చెపుతాం న్యూస్):

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల, 1987-88 విద్యా సం. నందు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా "గురు ప్రదక్షిణ" పేరుతో నాడు పాఠశాల లో తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి సత్కరించే కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా నాటి హిందీ భాషోపాధ్యాయులుగా పాఠశాల యందు 23 సంవత్సరాలు సేవలందించిన ఎం వై నరసింహాచారి,వృత్తి విద్యా శిక్షకులుగా పాఠశాలలో 38 సం. పైబడి సేవలందిస్తున్న కురివెళ్ల శ్రీనివాసరావు లను వారివారి ఇళ్ల వద్ద ఘనంగా సత్కరించారు నేరేడుచర్ల పట్టణంలో ఉంటున్న గురువులనే కాక వేరు వేరు ప్రాంతాల్లో ఉన్న తమ గురువులను సైతం "గురు ప్రదక్షిణ" కార్యక్రమం ద్వారా వారి ఇళ్ల వద్దకె వెళ్లి సత్కరించదల్చామని పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు ఇటువంటి కార్యక్రమం ద్వారా తమ చిన్ననాటి గురువులతో ఆత్మీయ అనుబంధాలను పంచుకుంటున్నట్లు పూర్వ విద్యార్థి అంజలి స్కూల్ కరస్పాండెంట్ అలక సైదిరెడ్డి అన్నారు తమ గురువులందరినీ ఈ కార్యక్రమం ద్వారా వారి ఇళ్ల వద్దకు వెళ్లి కలవడం బాగోగులు తెలుసుకోవడం సత్కరించడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థి మరియానంద స్కూల్ ప్రిన్సిపాల్ పి లూకాస్ అన్నారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కురువెళ్ల సత్యం గూడూరు చంద్రయ్య కందిబండ సైదయ్య సురేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## న్యూ అరబిందో డిగ్రీ ,స్పందన జూనియర్ కళాశాలలో ఘనంగా గురుపూజ దినోత్సవం



నేరేడుచర్ల 5(నిజం చేపుతాం న్యూస్):భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు మరియు గురుపూజ దినోత్సవం పట్టణంలోని న్యూ అరబిందో డిగ్రీ కళాశాల, స్పందన జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి ,ప్రిన్సిపాల్ ఎడవెల్లి వెంకట్ రెడ్డి పూలమాల లేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అధికారులు శ్రీధర్, కొప్పుల లింగారెడ్డి అధ్యాపకులు వెంకటేశ్వర్లు , ఆంజనేయులు, శ్రీనివాస్ చారి, సతీష్, ప్రభాకర్, నాగప్రసాద్, బాలకృష్ణ, నగేష్, కావ్య ,సైదిరెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజించాలి.. భాస్కర్



నేరేడుచర్ల 5(నిజం చెపుతాం న్యూస్):

వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో మరియు పట్టణాల్లో పెద్ద ఎత్తున యువత వినాయక చవితి వేడుకలను జరుపుకుంటారు.కానీ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులనే ప్రతిష్టించుకొని, నిమజ్జనం జరుపుకోవాలని సామాజిక కార్యకర్త జింకల భాస్కర్ కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలు నిమజ్జనం చేసిన తర్వాత నీరు కలుషితమై కలరా,టైఫాయిడ్ సీజనల్ వ్యాధులు మరియు రైతులకు పంట పొలాల్లో దిగుబడి కూడా తగ్గిపోతుందని,ఈ సారి వర్షాలు ఎక్కువ గా వస్తుండడంతో వరదలు వస్తున్న కారణం గా ప్రజలు అనారోగ్య బారిన పడకుండా మట్టి వినాయకులకే ఎక్కువ ఆసక్తి చూపాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం నడుం బిగించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్ర వినాయక విగ్రహాలకు ఎటువంటి పర్మిషన్ కూడా ఇవ్వకుండా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఈ సందర్భంగా కోరారుమట్టి వినాయక విగ్రహాలను తయారు చేసే వారిని ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని కోరారు.

## రుణమాఫీ ఆన్ లైన్ ప్రక్రియ గడువు పెంచాలి



బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి.

నేరేడుచర్ల 5/ నిజం చెపుతాం న్యూస్:

రైతు రుణమాఫీ కానీ రైతుల పేర్లు నమోదు ప్రక్రియ సజావుగా జరగకపోవడంతో చాలామంది రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి రైతు రుణమాఫీ గడువును పెంచాలని హుజూర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు అన్నారు. రుణమాఫీ నమోదు ప్రక్రియ నత్త నడకన సాగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈరోజు చివరి రోజు కావడంతో ఇంతవరకు చాలామంది రైతుల నమోదు ప్రక్రియ పూర్తి కాలేదు కాబట్టి దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఆందోళన చెందుతున్నారు.రైతు రుణమాఫీ కానీ వారు చాలామంది ఉండటంతో బ్యాంకుల చుట్టూ వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ, రైతులు తిరుగుతున్నారు టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల, సర్వర్ బిజీ వల్ల రుణమాఫీ కానీ రైతుల పేర్లు నమోదు ప్రక్రియ చాలా లేటుగా జరుగుతుంది. కాబట్టి రుణమాఫీ కానీ రైతుల నమోదు ప్రక్రియ గడువు పెంచాలని చాలామంది రైతులు కోరుతున్నారు. రైతు రుణమాఫీ 40% ఫార్టీ పర్సెంట్ మాత్రమే చేశారు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. ఋణమాఫీ కానీ రైతుల నమోదు ప్రక్రియ చాలా లేటుగా జరుగుతుంది. కావున మరో పది రోజులు పెంచాలి.మరియు గడువును పెంచడమే కాకుండా, రుణమాఫీ కానీ రైతులందరికీ 100% రుణమాఫీ జరిగేలా చూడాలి. ఇది చాలామంది రైతుల యొక్క అభిప్రాయం టెక్నికల్ ప్రాబ్లం వలన కొంతమంది రైతులు రుణమాఫీ కాలేదు ఫ్యామిలీ ఆధార్ కార్డు లింక్ తో మరి కొంతమంది కి కాలేదు, రేషన్ కార్డు లేదని చెప్పి మరి కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదు ఇలా చాలా కారణాలతో రుణమాఫీ కాక రైతులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి రైతు రుణమాఫీ నమోదు ప్రక్రియను పొడిగించి అందరికి రుణమాఫీ జరిగేలా చూడాలి.

ఋణమాఫీ కానీ రైతుల పేర్ల నమోదు ప్రక్రియ గడువును మరో పది రోజులు పెంచాలనిఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

## జిల్లా వ్యాప్తంగా 27,705 ఎకరాల్లో పంట నష్టం



......జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి: సెప్టెంబర్ 5 , నిజం చెపుతాం

జిల్లాలో ఐదు రోజులుగా కురిసిన వర్షం అన్నదాతలకు నష్టాన్ని మిగిల్చిందని వేల ఎకరాల్లో పంట నీట మునిగిందని జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలన నిమిత్తం తుంగతుర్తి కి విచ్చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ వేల ఎకర్రాల్లో పంట నీట మునిగిందని జిల్లావ్యాప్తంగా 10,806 మంది రైతులకు గాను 27,705 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా నిర్ధారించామన్నారు. మెట్ట ప్రాంతాలైన సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో పత్తికి వరికి మేలు చేకూర్చగా పెసర పూర్తిగా దెబ్బతిన్నదని హుజూర్ నగర్ , కోదాడ నియోజకవర్గాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని పూత దశలో ఉన్న పత్తికి, పిలక దశలో ఉన్న వరికి నష్టం పొంచి ఉందని ఈసారి మంచి ఫలితాలు ఇస్తుందనుకున్నటువంటి పెసర చేతికందే దశలో వర్షం వల్ల మొలకలు వచ్చి నష్టాన్ని మిగిల్చిందని పూర్తిగా పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించేందుకు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటున్నామన్నారు వరి 18,217 ఎకరాల్లో పత్తి 3015 ఎకరాల్లో మిర్చి 460 ఎకరాల్లో పెసర 1024 ఎకరాల్లో మిర్చి 460 ఎకరాల్లో కంది 38 ఎకరాల్లో మిగతావి 4809 ఎకరాల్లో నష్టం జరిగిందని ఇసుక మేట వేసిన 11,450 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. జరిగే నష్టాన్ని వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి నాలుగైదు రోజుల్లో పంట నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం పంట పూర్తిగా నష్టపోయిన వారికి ఎకరాకు పదివేల చొప్పున ఇసుక మేట వేయబడిన పొలానికి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ బాలకృష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేశవపురంలో ఆరోగ్య సిబ్బంది సేవల పట్ల గ్రామస్తుల హర్షం






తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 5 నిజం చెపుతాం

జిల్లా ఆరోగ్య సిబ్బంది అధికారుల ఆదేశానుసారం వర్షాల కారణంగా రవాణా సౌకర్యం లేని కేశపురం గ్రామంలో వైద్య సౌకర్యాలకు ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు కు రావులపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యం లో కేశపురం గ్రామంలో బంధం నుంచి ట్రాక్టర్ పై ఎక్కి వారి ప్రాణాలను కూడా లెక్కచేయ కుండా, వర్షాల కారణంగా నిల్వనీరు వల్ల, కలుషిత నీరు వలన, ఇంటింటి ఫీవర్ సర్వే చేసి, జ్వరంతో బాధపడుతున్న వారికి, చిరు వ్యాధులకు మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ ప్రజలకు మందుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న , ఏఎన్ఎంలు లు రజిత, నాగలక్ష్మి, ఆషా కార్యకర్తలు, మెరమ్మ, అంగన్వాడి టీచర్ అల్వాల సంగీత, గ్రమ సిబ్బంది చాగంటి అవిలయ్య , మిర్యాల ఓం ప్రకాష్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జిల్లా స్థాయి శాంతి సంఘ సమావేశం



జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్- -

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ -

కోదాడ, సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)

శాంతి సంఘ సమావేశం నందు హాజరైన వివిధ మతాల పెద్దలు గణేశ ఉత్సవ కమిటీ లు పౌరులు ప్రభుత్వ శాఖల అధికారులకు ఈనెల 7వ తారీకు నుండి నిర్వహించనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ మండపాల ఏర్పాట్లు గణేష్ విగ్రహాల ఏర్పాటు కు సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా శాంతి సంఘ సమావేశం నందు జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. భద్రతాపరంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లు మొదల వంశాలపై జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచనలు నవరాత్రుల సమయంలో శోభాయాత్ర సమయంలో విగ్రహాల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు సూచనలను చేశారు. జిల్లాల్లో ప్రశాంత వాతావరణలో ఉత్సవాలు జరుగుతాయి మత ఘర్షణలకు ఇక్కడ తావులేదు ఆదర్శవంతమైన జిల్లా అని ఉత్సవ కమిటీ వారు తెలిపినారు.ఘర్షణలు లేని ఉత్సవ వాతావరణాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని సోషల్ మీడియాలో వచ్చే వదంతలు నమ్మవద్దు అని ఉత్సవ కమిటీలు ఎల్లప్పుడు మండపాల అందుబాటులో ఉండాలని జిల్లా కలక్టర్ ఎస్పీ కోరారు.పటిష్ఠమైన పోలీసు భద్రత ఏర్పాటు చేస్తున్నాము. పోటీతత్వంతో ఉత్సవాలు జరపొద్దు సోదరాబావంతో కలిసిమెలిసి పండుగలుజరుపుకోవాలి.పర్యావరణ రక్షణకు పాటుపడాలి. ఉత్సవాల నిర్వహణలో ఉత్సవకమిటీలు బాధ్యతగా ఉండాలి.ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు. డీజే లు భానాసంచా పూర్తిగా నిషేదం. డీజే ల ఏర్పాటుకు సహకరించినా చర్యలు ఉంటాయి.కమిటీ సభ్యులు మండపాల వద్ద 24 గంటలు అందుబాటులో ఉండాలి. మండపాల వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు ముఖ్యం.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు గణేష్ ఉత్సవాల సమయంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకపోవడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని భవిష్యత్తులో కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా తమ వంతుగా ఉత్సవ కమిటీలు పాత్ర పోషించాలని కోరారు.

## మండల స్థాయి క్రీడాపోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం...



మున్సిపల్ చైర్మన్ బ ప్రకాష్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం.

నేరేడుచర్ల 5(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండల స్థాయిలో ఎస్ .జి. ఎఫ్. ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన క్రీడాపోటీలలో గెలుపొందిన వారికి నేరేడుచర్ల మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ ముఖ్య అతిధిగా విచ్చేసి బహుమతులు ప్రదానం చేశారు.ఇట్టి బహుమతులను నేరేడుచర్ల ప్రముఖ వ్యాపార వేత్త,లయన్స్ క్లబ్ సభ్యులు తాటికొండ జానకి రాంరెడ్డి గారు ?15,000 వెచ్చించి బహుమతులను అందజేయడం జరిగింది.మండల స్థాయి క్రీడా పోటీలలో కబడ్డీ ఆటలో జి.ప.ఉ.పా.పెంచికల్ దిన్నె బాలికలు మొదటి బహుమతిని, జి.ప.ఉ.పా.సోమవారం బాలికలు రెండవ బహుమతిని సాధించారు.అదేవిధంగా, కబడ్డీ ఆట బాలుర విభాగంలో బి. సి .గురుకుల పాఠశాల వారు మొదటి బహుమతిని, ప్రగతి విద్యాలయం వారు రెండవ బహుమతిని సాధించారు.వాలీబాల్ ఆటలో జి.ప.ఉ.పా.దిర్శించర్ల బాలికలు మెదటి బహుమతిని,జి.ప.ఉ.పా.నేరేడుచర్ల బాలికలు రెండవ బహుమతిని సాధించారు.వాలీబాల్ బాలుర విభాగంలో బి. సి .గురుకుల పాఠశాల వారు మొదటి బహుమతిని ,జి.ప. ఉ.పా.నేరేడుచర్ల బాలురు రెండవ బహుమతిని సాధించారు. ఖోఖో ఆటలో జి.ప.ఉ.పా నేరేడుచర్ల జిల్లా ప్రజా పరిషత్ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఈకార్యక్రమ నిర్వహణ సమన్వయకులు బట్టు మధు,మున్సిపల్ వైస్ ఛైర్మన్ అలక సరిత,నేరేడుచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి, 8మున్సిపల్ కౌన్సిలర్ సరిత,పెంచికల్ దిన్నె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,అంజలి స్కూల్ ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, బి.సి.గురుకుల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,వ్యాయామ ఉపాధ్యాయులు యాదగిరి, ఏసుపాదం,శ్రీనివాస్, అశోక్,భాస్కర్, విజయ్ కుమార్,వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో సమావేశం.



సూర్యాపేట జిల్లా వైద్య అధికారిడాక్టర్ కోటాచలం ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల 5 / నిజం చెబుతాం న్యూస్

నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కోట చలం ఆకస్మికంగా తనిఖీ చేశారు భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా వర్షాకాలం లో ప్రబలే వ్యాధులు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి ఆశా కార్యకర్తలక తెలియచేశారు ప్రతి ఒక్క ఆశా కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండి వాళ్ళ ఆరోగ్య సమస్యలు తెలుసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చేపించి వారికి తగిన మందులు ఇప్పించాలి తెలిపారు. వైద్యాధికారి నాగిని హాస్పిటల్స్ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి మారుపేరు కమ్యూనిస్టు యోధుడు మర్రి పెల్లి వెంకయ్య



సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 5 నిజం చెపుతాం : నీతి నిజాయితీకి మారుపేరు తన జీవితాంతం నికార్సైన అయినా కమ్యూనిస్టు యోధుడిగా మర్రి పెల్లి వెంకయ్య జీవించారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు,సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మర్రి పెల్లి వెంకయ్య(80) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ చీదెళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదేళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మర్రిపెల్లి వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు.చదువు,సంధ్య లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## గణేష్ నవరాత్రులు నిర్వహించు ఉత్సవ కమిటీలు రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు ఎస్సై వీరన్న

మద్దిరాల 5 నిజం చెపుతాం



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల పరిధి గ్రామాలలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకొనుటకు ప్రతి విగ్రహానికి పోలీస్ వారి నుండి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకొని ఉండాలి. మండపం రోడ్ కి అడ్డంగా పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దనీ మండపానికి విద్యుత్ మరియు ల్యాండ్ ఓనర్ అనుమతులు తప్పనిసరి ఉండాలనీమండపం వద్ద షాట్ సార్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరిగిన ముందస్తు జాగ్రత్తగా మండపం వద్ద నీళ్ల డ్రమ్ము నిండా నీరు మరియు సంచులలో ఇసుక నింపి ఉంచాలని ఆదేశించారు అదేవిధంగా మండపం వద్ద స్పీకర్లు ఉదయం 05.30 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే పెట్టాలి, మరియు సౌండ్ తక్కువగా పెట్టాలి. సౌండ్ ఇతరులు ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని ..పండగ సందర్భంగా మీ మీ ఇళ్లల్లో సంతోషం ఉండాలి, కానీ విషాదం ఏర్పడే విదంగా ఉండకూడదని పండగ అంటే సంతోషం కదా అని ఇతరులను ఇబ్బంది పెట్టి మీరు సంతోష పాడరాదనీప్రతి మండపం వద్ద రాత్రి పగలు కాపలా ఉండేలా నిర్వాహకులు చూసుకోవాలి, అలా వీలు అయితేనే విగ్రహాలు పెట్టాలనిమద్యం సేవించి మండపం లో ఉండకూడదనీ రాత్రి వేళల్లో, తాగుకుంటు మరియు పేకాట ఆడుకుంటూ ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు మండపం వద్ద ఏదైనా సంఘటన జరిగినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఇవ్వాలని తెలిపారు

## హెూలీ ఫ్యామిలీ స్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి వేడుకలు



కోదాడ, సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని హెూలీ ఫ్యామిలీ స్కూల్ నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ 136 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులు తమ తమ తరగతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి గురువు యొక్క ఆశీర్వాదాలు పొందారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్.సువర్ణ బాబు, ప్రిన్సిపల్ డి.సైదులు యాదవ్, డైరెక్టర్లు, విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి జీవితంలో గురువు పాత్ర ఎంతో కీలకం



– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ఏలూరు సెప్టెంబర్ 5 (నిజం పత్రిక ప్రతినిధి) : ప్రతి వ్యక్తి జీవితంలో గురువు పాత్ర ఎంతో కీలకమైనదని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత అంత గొప్ప స్థానం గురువుకే దక్కుతుందన్నారు. దెందులూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లోని ఉపాధ్యాయులందరికీ గురుపూజ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే శు భాకాంక్షలు తెలిపారు దుగ్గిరాలలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని పలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలని అందించారు ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ ను కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించిన ఏపీయూ ఎస్ఎం ఏ రాష్ట్ర నాయకులు శర్మ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శాలువాతో సత్కరించారు.

## జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం




నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 5)

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వ్యాలీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఆయన స్మృతికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జన్మదిన మనం ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామని విద్యార్థులు అటువంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపాల్ గారిని మరియు అధ్యాపకులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే పుష్పరాజు ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరి రాణి, ఎస్ రాజు, బి లచ్చన్న, ఎస్ అప్పారావు, వి కామేశ్వరరావు , కె సునీల్, ఎస్ సోంబాబు, కె అంబికా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

## విజయవాడ వరద బాధితులకు జనసేన పార్టీ 10 వేల ఆహార పొట్లాలు పంపిణీ



ఏలూరు సెప్టెంబర్ 5 ( నిజం పత్రిక ప్రతినిధి) : విజయవాడ సింగ్ నగర్ లో 10 వేల మందికి మందికి పైగా బాధితులకు ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్, బ్రెడ్లు, ఫ్రూట్స్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్,బ్రెడ్లు, ఫ్రూట్స్ అందించేందుకు నడుం బిగించిన ఏలూరు నియోజకవర్గ జనసేన నాయకులకు , జనసైనికులకు ఈ గురువారం ఉదయం రెడ్డి అప్పల నాయుడు గారు జెండా ఊపిన అనంతరం ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నుండి బయలు దేరి వెళ్ళడం జరిగింది.. ఈ సందర్భంగా మీడియాతో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ మానవత దృక్పథంతో వరద ముంపు ప్రాంత బాధితులకి ఆహారాన్ని అందించేందుకు బయలు దేరిన జనసైనికులను, ఇతర నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగతా నాయకులంతా కూడా బాధితుల క్షేమం కొరకు అందించే సహాయక చర్యల్లో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.. జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, నాయకులు రెడ్డి గౌరీ శంకర్,దోసపర్తి రాజు, బోండా రాము నాయుడు,రంఢీ దుర్గా ప్రసాద్, ఎట్రించి ధర్మేంద్ర, జనసేన రవి, బెజవాడ నాగభూషణం కుమార్, వేముల బాలు,గొడవర్తి నవీన్,కన్న ప్రసాద్,జనపరెడ్డి తేజ ప్రవీణ్, వీర మహిళలు కావూరి వాణిశ్రీ, జొన్నలగడ్డ సుజాత, తాబేలు హిమబిందు,తుమ్మపాల ఉమా దుర్గ మరియు వివిధ హెూదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభకాంక్షలు



నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 5)

మేము ఉపాధ్యాయుల విద్యాబోధన, మేధో మథన శ్రమని వికసిత భారత్ లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంతర్భాగంగా భావిస్తాము.ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కనీస మౌలిక సదుపాయాల కల్పన లేని అడవి,వాగు వంకలు, కొండ కోణాలు దాటి గిరిసీమల్లో అక్షరాల సేద్యం చేస్తున్నా మీకు ఎన్ని సార్లు స్మరించుకున్నా మీ రుణం తీర్చుకో లేము.రాజకీయ క్షేత్రంలో మేమున్నా కూడా గిరిజన ప్రాంతంలో ఉన్నా మొదటి సంపద మీ వంటి మేధో సంపత్తి అనే విషయాన్ని ఎప్పటికీ గుర్తించుకుంటాము అధి మా బాధ్యతగా భావిస్తాము.గిరిజన ప్రాంత, రాష్ట్ర,దేశ సమకాలీన ప్రపంచంలో మీ విలువను మా నిత్య రాజకీయ ప్రయాణంలో భావితరాలకు తెలియజేస్తునే వుంటాము ఎందుకంటే చైతన్యానికి ఆధ్యులు మీరేననే వాస్తవ దృక్పథం పై మాకు ఒక స్పష్టత వున్నది.ఇప్పుడు కూడా మేము నిజాయితీగా చెప్తున్నాము ప్రస్తుతం మేము ఒక రాజకీయ నాయకుడు గా మీకు అభినందనలు తెలియజేయట్లేదు సగటు గిరిజనుడిగా మాత్రమే మా మనోభావన్ని తెలియజేస్తున్నాం. ఇక్కడ రాజకీయ పరిధి హెూదా వంటి అంశాలకు తావులేదని గురువుల అత్యున్నత స్థానం కంటే ఏది ఎక్కువ కాదని మాకు స్పష్టంగా తెలుసు. మేము ఈ రోజు బడి గోడలపై బేలా చూపులు చూసే బాల్య దశ లోకి వెళ్ళిపోయాము అందుకే మీతో మాకున్నా అనుబంధాన్ని తనివితీరా జ్ఞప్తికి తెచ్చుకుంటున్నాం.కాలమానం,ప్రపంచకీరణ,జీవన ప్రమాణాల మార్పులు ఎన్ని ప్రభావితం చేసిన, చేస్తున్నా మీ స్థానం మీదే! మీ విద్య దీపం వెలుగే.. వెలుగు.. ఆ వెలుగు లో మేమొకరం ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మీకు మా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.డా.. వంపూరు గంగులయ్యజనసేన పార్టీ పాడేరు మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జీ

## మేము సైతం

### చాటపర్రు, మల్కాపురం పంచాయతీ ప్రజల చేయూత





ఏలూరు సెప్టెంబర్ 5 ( నిజం పత్రిక ప్రతినిధి) : విజయవాడ వరద బాధిత ఆదర్శనగర్, లెనిన్ నగర్, సింగ్ నగర్, తదితర ప్రాంతాల్లో ముంపు బాధితులను ఆదుకునేందుకు అందరూ ముందుకు రావాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. చింతమనేని పిలుపుమేరకు దెందులూరు నియోజ కవర్గం ఏలూరు రూరల్ మండలంలోని చాటపర్రు, మల్కాపురం గ్రామ పంచాయతీల ప్రజలు స్పందించి గురువారం 2 వేల ఆహారపు పొట్లాలను ఎమ్మెల్యే చింతమనేని పిలుపుమేరకు చాటపర్రు టిడిపి గ్రామ పార్టీ ఇంచార్జ్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో చాటపర్రు, మల్కాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు వరద బాధితులకు సహాయార్థం విజయవాడ పంపించారు, ఈ కార్యక్రమంలో చాటుపర్రు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వర్మ, మల్కాపురం పంచాయతీ కార్యదర్శి కె జగదీష్ చంద్ర ప్రసాద్ ,ఏలూరు మండలం ఉపాధి హామీ ఏపీవో కిషోర్, సచివాలయ సిబ్బంది ఆహారపు పట్టాలను ప్యాకింగ్ చేసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం పంపడం జరిగిందని గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనాథ్ తెలిపారు,

## నేత్రదానం ప్రాముఖ్యత, అవగాహన సదస్సు

నేత్రదానం చేయండి–చూపు లేని వారికి వెలుగునివ్వండి...జిల్లా అందత్వ నివారణ అధికారి డా సుకుమార్ బాబు



పార్వతీపురం సెప్టెంబరు 5(నిజం చెపుతాం ప్రతినిధి) : శరీరం లో ఏ అవయవానికి భాధ కలిగించిన ఆ బాధ ను కల్లే వ్యక్త పరుస్తూ వుంటుంది.'' సర్వేంద్రీయానాం నయనం ప్రధానం " అనే సూక్తి అందరికీ తెలిసిందే. ప్రపంచం లో ప్రకృతి అందాలను ప్రతీ ఒక్కరూ చూసి ఆరాధించి మధురానుభూతి పొందు తుంటారు. ఆ కళ్లే కనిపించక పోతే జీవితం అంధకార మవుతుంది. ప్రఖ్యాత రచయిత హెలెన్ కెల్లర్ మాటల్లో చెప్పాలంటే " నాకు దేవుడు మూడు రోజులు కంటి చూపును ప్రసా దిస్తే చాలు మీరు ఎవరు జీవితం లో చూడలేనివి నేను మూడు రోజులు లో చూస్తానని అన్నారు. "ఐస్ ఆర్ విండోస్ ఆఫ్ ద సోల్'' కళ్ళు తెరిస్తే ప్రపంచం మన ముందుంటుంది, ఆ కళ్ళే మూసుకుంటే అంతా అంధకారమే. ఈ రోజు జిల్లా ఆసుపత్రి నేత్ర వైద్య విభాగం లో ఈ సదస్సు జిల్లా అంధత్వ నివారణ అధికారి పర్యవేక్షణలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగా సెప్టెంబరు 8 వ తారీఖు వరకు నేత్ర దాన పక్షోత్సవాలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నేత్రాలను సేకరించుటకు అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి ప్రజలలో చై తన్యపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమము లో సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నూరులో బంగారం షాపులో భారీ చోరీ..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)5– సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం తోటమ్మ తల్లి గుడి దగ్గర బంగారం దుకాణంలో బుధవారం అర్ధరాత్రి నలుగురు దొంగలు చొరబడి దుకాణంలో ఉన్న సుమారు రూ. 35 లక్షల విలువ చేసి వెండి, బంగారం వస్తువులను అపహరించారు. షాపు షట్టర్ తీసి దర్జాగా నగదు చోరీ చేయటం సీసీ కెమెరాలో రికార్డు అయింది. షాపు యజమాని ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు విచారిస్తున్నారు. రాజస్థాన్ ముఠాకు చెందిన వారుగా పోలీసులు అనుమానిస్తున్నారు.


## వరద బాధితులకు ఆటో యూనియన్ చేయూత



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)5– సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు ఆటో యూనియన్ వారు విజయవాడలోని వరద బాధితులకు చేయూతగా ఆహార పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు నన్నం కోటేశ్వరరావు మాట్లాడుతూ బ్రాహ్మణ కోడూరు ఆటో యూనియన్ తరపున వరద బాధితుల కోసం గురువారం వెయ్య పులిహార ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ ప్రత్యేకంగా ప్యాకింగ్ చేయించి బాధితులకు అందించేందుకు విజయవాడ బయలు దేరుతున్నామని తెలియజేశారు.

## 7 ,16 వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)5– సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణ పరిధిలోని 7 ,16వ వార్డుల్లో గురువారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, డీఈ ఏడుకొండలు సిబ్బందితో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వర్షం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో కాలనీలో వరద నీరు ను మోటర్ల ద్వారా తరలించే ఏర్పాట్లను పరిశీలించారు. అంటు రోగాలు ప్రబలకుండా శానిటేషన్ సిబ్బందితోపాటు అర్బన్ వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.వార్డుల్లోని శానిటేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికపై చేయాలని ఆదేశించారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)5– సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరుఅల్ప పీడనం ప్రభావంతో నష్టపోయిన డివిసి కాలనీలోని 60 కుటుంబాలకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ సిబ్బందితోపాటు మున్సిపల్ సిబ్బంది, కూటమి శ్రేణులు నిత్యా సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ ప్రశాంతి ,మున్సిపాలిటీ ఏడుకొండలు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## అనంత ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 5 :

అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో జిల్లా విద్య శాఖ ఆధ్వర్యంలో గురోత్సవం జరిగింది. కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ వినోద్ కుమార్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. అనంతపురం ఐఏఎస్,జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, జడ్పీ చైర్మన్ గిరజమ్మతో కలిసి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సత్కరించి అవార్డులు అందించారు.

# అనంతలో నూతన హాస్టల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన రత్నాకరం



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 5 :

అనంతపురం పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ టైలరింగ్ కాలేజీ క్యాంపస్ లో గురువారం నూతన హాస్టల్ భవన నిర్మాణానికి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి ఆర్జె రత్నాకర్ భూమి పూజ చేశారు. ఈ నూతన హాస్టల్ భవనంలో దాదాపు 1500 మంది విద్యార్థులకు అనవుగా అన్ని వసులతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించాలి



పార్వతీపురం, సెప్టెంబరు 5 (నిజం చెపుతాం ప్రతినిధి) : స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధికి బ్యాంకులు ముఖ్య భూమిక పోషించాలని అందుకుగాను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం తద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుకు సహకరించాలన్నారు. పంట రుణాలు ఎక్కువ మొత్తంలో మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని చెప్పారు. బ్యాంక్ బిజినెస్ కరెస్పాండెంట్లు గ్రామాల్లో విస్తృతంగా పనులు చేపట్టాలని తద్వారా గ్రామీణ ప్రాంతంలో బ్యాంక్ సేవలు బాగా అందగలవని అన్నారు. ఉపాధి కల్పన యూనిట్లు ప్రారంభం కావాలని ఆయన ఆదేశించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. వన్ దన్ వికాస్ కేంద్రాల (వి.డి.వి.కె)ను రిజిస్ట్రేషన్ చేయించాలని ఆయన అన్నారు.

**సి.ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి**

సామాజిక కార్యక్రమాల్లో బ్యాంకులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో వివిధ వసతి గృహాల్లో చిన్న సహాయంతో అవసరమగు పనులు పూర్తి చేయవచ్చని అన్నారు. ఆ పనులు పూర్తి కావడం వలన వసతి గృహంలో విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. ఇందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని సూచించారు.

**జిల్లా కలెక్టర్ 20 ఫ్యాన్లు వితరణ**

వివిధ వసతి గృహాల్లో ఫ్యాన్లు అవసరాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్వయంగా ముందుకు వచ్చి సొంతంగా 20 ఫ్యాన్లు అందిస్తామని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వితరణ పట్ల సంబంధిత అధికారులు హర్షద్వానాలు చేశారు. జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎస్ మన్మధరావు ముందుకు వచ్చి ఐదు ఫ్యాన్లు వితరణగా అందిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇందుకు ఆయనను అభినందించారు.ఈ సమావేశంలో నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ డి.ఎస్ దినేష్ కుమార్ రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె ఎల్ ఎన్ మూర్తి, సహాయ లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రత్యూష, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, కెవిఐసి డిఓ రవి కుమార్, చేనేత జౌళి శాఖ అధికారి ఎన్ రమణ బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..



విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తెలిపారు

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)5- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అందుకోసమై యూనివర్సిటీలోని అధ్యాపకులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం 6 నెలల పాటు ఇండస్ట్రీలకు పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేసారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఏ రంగంలోనూ లేని, ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్న అతి గొప్ప అవకాశం సాధ్యమైనంత మంది శిష్యులను పొందడమేనని వెల్లడించారు. రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు క్రీడా కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన అధ్యాపక సిబ్బందికి బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, ప్రిన్సిపల్ జే.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూలే దంపతుల సేవలు చిరస్మరణీ యం -యాట్ల



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)సెప్టెంబర్ 5.నిజం చెపుతాం న్యూస్

భారతీయ సంఘ సంస్కర్త, రచయిత్రి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీ బాయి పూలే అని నియోజకవర్గం యం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న సావిత్రీ బాయి పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు విగ్రహాలు కు యాట్ల నాగేశ్వరరావు, ఆయన భార్య మాజీ ఎం.పీ.టీ.సీ,మత్స్యకార మహిళా సహకార సంఘం అధ్యక్షురాలు యాట్ల రోజారాణి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్య పడుతుందని నమ్మిన ఆమె తన భర్త మహాత్మా పూలే తో కలిసి 1848 జనవరి 1న పూణే లోని విశ్రాంబాగ్ వాడాలో దేశంలోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి నడిపారు. ఇది నచ్చని పెత్తందారీ కులాలు వారు పాఠశాలకు వెళ్ళే దారిలో సావిత్రీబాయి పై బురద జల్లడం,పేడ ముద్దలు వేయడం,రాళ్ళు విసరడం,వంటి వేధింపులకు పాల్పడినా బెదరకుండా.ప్రతీరోజు ఇంటి నుండి పాఠశాలకు వెళ్ళేముందు సంచిలో ఒక చీర పెట్టుకొని వెళ్ళే వారు.బురద పడిన చీరను తీసివేసి వేరే చీరను మార్చుకుని పాఠశాలలో బాలికలకు విధ్యాభ్యాసం నేర్పించేవారు.పూలే దంపతులు ను ఆదర్శంగా తీసుకుని వారి విగ్రహాలు పెట్టడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.

# ఊలపల్లి హైస్కూల్ లో టీచర్స్ కి సన్మానం చేసిన కూటమి నేతలు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)సెప్టెంబర్ 5..నిజం న్యూస్...

బిక్కవోలు మండలం ఊలపల్లి ప్రభుత్వ హైస్కూల్ నందు గురువారం టీచర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ని టీచర్స్ కి కూటమి నాయకులు సురేష్ రెడ్డి,అశోక్ చౌదరి, అర్జున్ ,శ్రీను సన్మానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సనాతన కాలం నుండి గురువుకి అత్యున్నత స్థానం ఉంది అని పేర్కొన్నారు...

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎం కామేశ్వరరావు, మాస్టర్ అవార్డు



నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి (సెప్టెంబర్ 5 )

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గూడెం పాత వీధి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తున్న ముక్కలి కామేశ్వరరావుకు (మాస్టారు) ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపిక చేశారు అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో కామేశ్వరరావు మాస్టారుకి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పాడేరు జిల్లా కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కామేశ్వరరావు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో ఉపాధ్యాయునిగా పనిచేసే పాత వీధి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న తనను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కామేశ్వరరావు మాస్టారికి పలువురు గూడెం కొత్త వీధి మండలానికి చెందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పత్రిక విలేకరులు అభినందనలు తెలియజేశారు.

# వరద బాధితులకు అండగా 6కోట్ల రూపాయలు భారీ విరాళం ప్రకటించిన జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు !! పవన్ కళ్యాణ్ :

నిజం. న్యూస్ అల్లూరి జిల్లా (సెప్టెంబర్ 5)

వివరాల్లోకి వెళితే జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు.గంగులయ్య మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండే పార్టీ జనసేన పార్టీ అనే ప్రస్థానం అనేక సందర్భాలో వివరించారు..సహాయం చేయడంలో ముందుండే మహానుభావుడు మా అధినేత పవన్ కళ్యాణ్ నీ అన్నారు అలాగే నిరంతరం ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రజలకు అండగా ఉండే గొప్ప నాయకులు పవన్ కళ్యాణ్ గారు కొంతమంది ఆయన పై దుష్ప్రచారం చేస్తున్నారు నిజానికి వరద ప్రభావిత ప్రాంతాల్లో బిపర్యటించాలని అనుకున్నా, ఆయన వల్ల సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందని అధికారులు చెప్పడం తో ఆ ప్రయత్నం విరమించుకున్నారు అంటూ వివరణ ఇచ్చారు.ఉప ముఖ్యమంత్రి పర్యటన సహాయ పడేలా ఉండాలే తప్ప ప్రభుత్వానికి సహాయక చర్యలు చేపట్టే యంత్రాంగానికి అదనపు భారం కాకూడదు... అని అందుకే ఆయన రాలేదన్నారు. కొందరు దుష్ప్రచారలతో కాలయాపన చేస్తూ ఆయన మీద నిందలు వేస్తే ఒప్పుకునేది లేదని తెలిపారు...

# -జీ.కే.వీధి మండల నాయకులు రుణపడి ఉంటాను... పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



జీ.కే.వీధి మండలంలో నాయకులు నిర్వహించిన నాయకుల ఆత్మీయ కార్యక్రమంలో ఆహ్వానం మేరకు పాడేరు శాసనసభ్యులు లి.మత్స్యరాస విశ్వేశ్వర రాజు లి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ముందుగా మండల కేంద్రంలో ఉన్నా వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు, మండల నాయకులు శాసనసభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానం పలికారు, ఈ కార్యక్రమానికి ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ కరుడు కట్టిన కార్య కర్తల్లా మండల నాయకులు కార్యకర్తలు పనిచేశారు. జీ.కే వీధి మండలానికి నేను రుణపడి ఉంటాను. నాయకులందరూ ఎంతో పనిచేసి నన్ను శాసన సభ్యులుగా గెలిపించారు మీ అందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. నాయకులకు కార్యకర్తలకు శాసనసభ్యులు భరోసా కల్పిస్తూ ఎవరికీ ఏ సమస్య వచ్చినా నేను మీ అందరికీ అండగా ఉంటాను, కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్సులు హామీలు విఫలం అయ్యారు కూటమి నాయకులు అపోహాలు పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన ఎవ్వరు భయపడకండి. మీ అందరికీ నేను అండగా ఉంటాను అని అన్నారు,బి ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ లోతా దేవుడు, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర,స్థానిక ఎంపీటీసీ కొర్ర రాజులమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోరీ రవి, %గూాజూ% చైర్మన్ వంతాల అరుణ్ కుమార్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, %జీజూ% మండల కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్, మాజీ జడ్పిటిసి మచ్చల మత్య రాజు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అరకు ఎర్మియా, మండలంలో ఉన్న ఎంపీటీసీలు సర్పంచులు, వార్డు మెంబర్లు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.బి

# మా గ్రామానికి క్రొత్తగా రహదారి మరియు బ్రిడ్జి నిర్మించగలరు..,



నిజం న్యూస్ అల్లూరి జిల్లా జి కే వీధి (సెప్టెంబర్ 5)సీలేరు: జీకే వీధి మండలం, ఏ. దారకొండ పంచాయతీకి చెందిన వివిధ గ్రామాల ప్రజలు రహదారి దారికి బ్రిడ్జి సౌకర్యం లేక ఆ గ్రామాలకు సంబంధించినటువంటి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, మా గ్రామాలకు దాటి వెళ్లాలంటే మధ్యలో పెద్ద కాలువ ఉంది అది దాటి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని,మా గ్రామాలకు రహదారి మరియు బ్రిడ్జి సౌకర్యం సిరిబల మెయిన్ రోడ్డు నుంచి చామగెడ్డ మీదగా గొల్లపల్లి శివారు పెబ్బంపంపల్లి గ్రామం వరకు సుమారు 20 కిలోమీటర్లు దూరం ఉంటుంది. మా బాధలు అర్థం చేసుకొని ప్రభుత్వం వారు రహదారి సౌకర్యం మరియు బ్రిడ్జి మంజూరు చేయించగలరని మా గ్రామ ప్రజలు కోరడమైనది. రోడ్డు సౌకర్యం లేని కారణం వలన మూడు రోజులు క్రితం 01/09/ 2024న గొల్లపల్లి గ్రామంలో కాకూరి శ్రీను అనే వ్యక్తి మలేరియా టైఫాయిడ్ వ్యాధి వచ్చి మరణించడం జరిగింది. జ్వరెల ఆసుపత్రికి తీసుకొని వెళ్తుండగా ఆ కాలువ దాటి వెళ్లలేక అక్కడి మరణించడం జరిగింది. మా బాధలు అర్థం చేసుకొని రహదారి సౌకర్యం మాకు కల్పించగలరని మరొక్కసారి మనవి చేసుకుంటున్నాం.

# విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దండి



ఉపాధ్యాయులకు కలెక్టర్ హితబోధ

నిజం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, (సెప్టెంబర్ 05: )విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా తీచిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఉపాధ్యాయులకు హితబోధ చేసారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక కాఫీ హౌస్ లో విద్యాశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుడు సమాజ అభివృద్ధికి మూల పురుషుడని, సమాజ బాగుకు ఒక ఆయుధమని తెలిపారు. ఉపాధ్యాయుడు అందరికీ ఆదర్శంగా ఉన్నందునే వారికి ఎప్పటికీ గౌరవం ఉంటుందన్నారు. పూర్వకాలంలో ఉపాధ్యాయుడు చెప్పిందే వేధమని, వారు చెప్పినట్లే విద్యార్థులు నడుచుకునే వారని, అయితే కాలానుగుణంగా వచ్చే మార్పులు కొంత ప్రభావాన్ని తీసుకు వచ్చాయని చెప్పారు. రేడియో, టివి, ఇంటర్నెట్ లాంటి వినియోగం పెరగడంతో విద్యార్థులు కూడా ఆ స్థాయి విద్యా భోధన ఆశిస్తున్నారని పేర్కొన్న కలెక్టర్ ఉపాధ్యాయులు కూడా మారాలని సూచించారు. విద్యార్థుల అభిరుచి, వారి ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు అప్ గ్రేడ్ కావాలని, భోధన ప్రత్యేకంగా ఉండాలని సూచించారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## 'వాగ్దేవి' లో టీచర్స్ డే సెలబ్రేషన్స్



చందుర్తి సెప్టెంబర్5(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కరస్పాండెంట్ సద్గుణాచారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సెప్టెంబర్ 5. ఉపాధ్యాయ వృత్తికి అతను తెచ్చిన గుర్తింపు గౌరవముకు గాను ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారు, తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉంటుందని చాటిచెప్పిన ఆచార్యుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు అందరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 5( నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట ఆవరణలో విద్యార్థులు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిపారు. ముందుగా ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రేమలత ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలంకరణ చేశారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులతోపాటు గురువులను కూడా గౌరవించాలి. మనకు విద్యను అందించిన జ్ఞాన దాతలు, విద్యార్థుల శ్రేయస్సును కాంక్షించే వారే గురువులని తెలియజేశారు.అదేవిధంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం ఒక మొక్కను (రామా ఫలం)నాటారు. ఈ మొక్క ఎలాగైతే ఎదిగి వృక్షంగా మారి తీయటి ఫలాలను మనకు అందిస్తుందో అదే విధంగా విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నతంగా ఎదగాలనే స్ఫూర్తితో ఈ మొక్కను నాటారు.ఆ తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు.మహేష్ చంద్ర, రమణారెడ్డి,మధుసూదన్ రావు, మంజుల ,ప్రదీప్.లత,అనిల్ కుమార్,సునీత,పుష్పలత, కవిత,స్వప్న, సంపత్రావు సరిత,సత్తయ్య, ఫయాజ్ మహమ్మద్,సుజాత దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05 వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ 136 వ జయంతిని ఘనంగా నిర్వహించారు . ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ బడి బాధ్యత భవిష్యత్తు ను పరిచయం చేసిన మహానుభావుడు గురువు బడి అనే భూమిలో విద్య అనే విత్తనం వేసి అక్షర మనం నీరు పోసి అజ్ఞానమనే కలుపు తీసి జ్ఞానం ఫలాన్ని సమాజానికి అందించిన నిరంతరం కృషివలుడు ఉపాధ్యాయుడు చీమను చూసి క్రమశిక్షణను భూమిని చూసి ఓర్పును చెట్లను చూసి ఎదుగుదలను ఉపాధ్యాయ ని చూసి సుగుణాలను నేర్చుకునే వాడే నిజమైన శిష్యుడు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,( నిజం న్యూస్) గురువారం మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్స్ లో మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని 37 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ పథకం చెక్ లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రీపోతుల ప్రభుదాస్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కల్యాణలక్ష్మి షాదిముబారక్ పథకం పేదింటి ఆడపడుచుల పెళ్ళిళ్ళకి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ... తమ డివిజన్ లోని 37 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం చెక్కులు రిలీజ్ చేయించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో కూడా ఎంతో మంది లబ్ధిదారులకు అందించామని ఇక ముందు కూడా డివిజన్ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో సునీల్, కార్పొరేటర్లు శాంతి సాయి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, రజిత పరమేశ్వర్ రెడ్డి, కక్కిరేణి చేతన హరీష్ రావు మర లబ్దిదారులు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





**- సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలి**

**- జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- 26 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

సిరిసిల్ల, సెప్టెంబర్ 5(నిజం చెపుతాం)సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్ళ బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఖాళీల భర్తీకి ఇటీవల దాదాపు 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి, పరీక్ష నిర్వహించిందని గుర్తు చేశారు. పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద స్కూళ్ళలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకొని 10/10 సాధించిన విద్యార్థులను ముఖ్యమంత్రి సన్మానించారని గుర్తు చేశారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల ప్రమోషన్స్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి రాష్ట్రపతి, శాస్త్రవేత్తలు, కలెక్టర్లు, ఇంజనీర్లు ఇలా ఎదిగిన వారు ఉన్నారని గుర్తు చేశారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్స్ స్వీకరించిన వారికి అభినందనలు తెలియజేశారు. మిగితా టీచర్లు వీరిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా నుంచి జాతీయ స్థాయికి తాడురి సంపత్ కుమార్, రాష్ట్ర స్థాయికి పాకాల శంకర్ ఎంపిక కాగా, వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసి వారు ఎంచుకున్న రంగంలో రాణి%శీ%చేలా టీచర్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయులు ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విప్ కోరారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. తన బాల్యం నుంచి ఈ స్థాయికి వచ్చేలా తీర్చిదిద్దిన టీచర్లు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలను అన్ని అంశాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. సామాజిక, పర్యావరణ స్పృహ, నైతికత, విలువలు, పోటీతత్వం నేర్పించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ ఛైర్పర్సన్ జిందం కళా, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా విద్యాధికారి రమేష్, జీసీడీఓ పద్మజ ఎంఈఓలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేయండి

**- అధికారులను ఆదేశించిన మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5( నిజం న్యూస్)గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లను చేయాలని మేయర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు.ఉప్పల్ లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును గురువారం మేయర్ విజయలక్ష్మి ,డిప్యూటీ మేయర్ శ్రీలత కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.భక్తులకు ఉత్సవాల, నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా ఏర్పాట్లను చేయాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ఈఈ నాగేందర్,బాకారం లక్ష్మణ్ తుమ్మల దేవి రెడ్డి,ఈగ ఆంజనేయులు,సల్ల ప్రభాకర్ రెడ్డి , వెంకటేష్ గుప్తా ,రత్నం ,తుమ్మల రాజేందర్ రెడ్డి , ,పాలడుగు లక్ష్మణ్ ,సుంకు శేఖర్ రెడ్డి , బాకారం అరుణ్ ,సీ డి వెంకట్ , ఆల్వాల్ భాస్కర్ ,నవీన్ యాదవ్ , సందీప్ ,భాస్కర్ ,మంద మురళి కృష రెడ్డి ,గొరిగ మహేష్ ,వెంకట్ రెడ్డి ,చేటపురాం రెడ్డి అఫ్జాల్ , కంచెమీద సీను ,బూత్కూరి రాజు ,సురేష్ యాదవ్ ,బోడిగా మల్లేష్ ,శ్రీనివాస్ ,హనుమంత్ , మహంకాళి రాజు ,కావాలి రాం , రంగుల శేకర్ ,అన్వర్ ,కాజా మౌలానా,నాగూర్ బాషా , అమర్ , సత్యం ,పీరంభి ,తెల్కల రాజ్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి**



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు గురువారం ఉదయం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భోజనానికి ముందు భోజనం తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని అన్నారు విద్యార్థులకు జ్వరం లక్షణాలు ఉన్నట్టయితే వెంటనే తగు చర్యలు తీసుకొని దగ్గరలో ఉన్న ప్రాథమిక కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బందికి ఆదేశించారు ప్రతి ఆదివారం వసతి గృహంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బంది విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి బి.జి అమృత సాగర్ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చిల్కానగర్ డివిజన్లో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పర్యటన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 నిజం న్యూస్)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి చిల్కానగర్ ప్రధాన రహదారి లో పర్యటించారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు సీవరేజ్ పైప్ లైన్ పూర్తిగా పాడైపోయిందని తరచూ సీవరేజ్ ఓవర్ ఫ్లో అవుతుందని, పాత చెరువులకు, ఆదివారం కూరగాయల మార్కెట్ సమయాల్లో కూడా సీవరేజ్ వల్ల చాలా ఇబ్బంది జరుగుతుందని, అదేవిధంగా సిసి రోడ్డు కూడా పూర్తిగా పాడైపోయిందని సి ఆర్ ఎం పీలో ఎన్నోసార్లు దరఖాస్తు పెట్టుకున్న రోడ్డు శాంక్షన్ అవ్వలేదని, వెంటనే ఎస్ ఎన్ డి పి పథకం కింద చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా దానిపైన సిసి రోడ్ కు కూడా నిధులు కేటాయించాల్సిందిగా అభ్యర్థన చేస్తూ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెంటనే జోనల్ కమిషనర్ కి ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, పిట్టల నరేష్, చేర్యాల శ్రీనివాస్ , మాస శేఖర్, బాణాల నారాయణరెడ్డి,రామాంజనేయులు,రవీందర్ గౌడ్,ఎండి షఫీ, ఎండి గౌస్, ఎండి హనీఫ్ , బాలకృష్ణ, మహమూద్, సుందర్, యాదగిరి, పోచయ్య, శ్యామ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేసిన కార్పొరేటర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,( నిజం న్యూస్ ) గురువారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు సమక్షంలో అత్యధికంగా మన రామంతపూర్ డివిజన్ కు 135 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను అందజేయడం జరిగింది,

## వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5( నిజం న్యూస్) రామంతపూర్ డివిజన్ వార్డ్ ఆఫీసులో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు చేతుల మీదుగా వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, కందకట్ల దయానంద రెడ్డి, వేముల తిరుపతయ్య, సువర్ణసిండే, ఇతర కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది,

## ఉత్తమ ఉపాధ్యాయురాలు మాధవికి సన్మానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5( నిజం న్యూస్) ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మేడిపల్లి కమలానగర్ ప్రాథమిక పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయురాలు కు సన్మాన కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కమలానగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని మేయర్ అమర్ సింగ్ ,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎన్నికైన మాధవి కి సన్మానం చేసి కేకు కట్ చేసి ఉపాధ్యాయుల కు శుభాకాంక్షలు తెలిజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనంతరెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి,తుముకుంట్ల శ్రీధర్ రెడ్డి,బొడిగె కృష్ణాగౌడ్,చింతల నర్సింహ రెడ్డి, బోటుమంచి సునీల్,సుక్క జైహిందర్ ,కాటపాక కుమార్,ప్రభాకర్ గౌడ్,1వ వార్డు నాయకులు తవిటి ప్రశాంత్, కాటపాక భారత్ మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.లి

## రామగుండం:ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం ఎమ్మెల్యే సతీమణి



రామగుండం సెప్టెంబర్ 5, నిజం న్యూస్. రామగుండం నియోజకవర్గం 11వ డివిజన్,కార్పొరేటర్ పెద్దేల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో.. సంజయ్ నగర్ లోని ప్రజలని కలుస్తూ వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ,వారి పిల్లల చదువులపై అర తీయడం జరిగింది. అలాగే ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకొని వారి సమస్యలు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మద్దెల రాజేష్,బస్తీ పెద్ద మనుషులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది.

## ఎల్లమ్మ బోనం ఎత్తిన మనాలి ఠాగూర్



రామగుండం సెప్టెంబర్ 5, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:రామగుండం పారిశ్రామిక కేంద్రంలో.. ఎల్లమ్మ బోనం ఎత్తిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్. ఎల్కలపల్లి గ్రామంలోని ఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో.. రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అమ్మవారి దయవలన ఈ ప్రాంత ఎమ్మెల్యే,చొరవతో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో.. రామగుండం పారిశ్రామిక కేంద్రంలో 1 ఐ800 పవర్ ప్లాంట్ సాధించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా నియోజకవర్గ ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అమ్మవారికి పూజలు జరిపించారు. నియోజకవర్గ ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని, రామగుండం పారిశ్రామిక కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆయన చిరకాల కాంక్ష. ఇదే ధ్యేయంతో..రామగుండం అభివృద్ధి కోసం అహర్నిశలు ఎమ్మెల్యే అన్ని విధాలుగా పాటుపడుతున్నారని ఆమె అన్నారు.

## ములుగు జిల్లాలో ఆరెంజ్ అలర్ట్

**- ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఏటూరునాగారం ఏఎస్పీ.**

ఏటూరునాగారం సెప్టెంబర్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:9 సెప్టెంబర్ 2024 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉందని సూచిస్తూ భారత వాతావరణ శాఖ ములుగు జిల్లా ప్రాంతానికి ఆరెంజ్ అలర్ట్ని జారీ చేసిందని ములుగు జిల్లా వాసులందరికీతెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల కారణంగా, జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరద ముప్పు పొంచి ఉంది. ఈ దృష్ట్యా, ఈ కాలంలో పౌరులందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని మరియు అనవసర ప్రయాణాలను నివారించాలని మేము కోరుతున్నాము. మా నివాసితుల భద్రత మా అత్యంత ప్రాధాన్యత, మరియు మేము ఈ క్రింది జాగ్రత్తలను సిఫార్సు చేస్తున్నాము:ఇంటి లోపల ఉండండి: ఖచ్చితంగా అవసరమైతే తప్ప, సంభావ్య ప్రమాదాలకు గురికాకుండా ఉండటానికి దయచేసి ఇంట్లోనే ఉండండి.వరద పీడిత ప్రాంతాలను నివారించండి: నదులు, ప్రవాహాలు మరియు వరదలకు గురయ్యే లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండండి.అత్యవసర సామాగ్రి: మీకు ఆహారం, నీరు మరియు అవసరమైన మందులు తగినన్ని సరఫరాలు ఉన్నాయని నిర్ధారించుకోండి.సమాచారంతో ఉండండి: అధికారిక వనరుల నుండి తాజా వాతావరణ సూచనలు మరియు సలహాలతో అప్‌డేట్‌గా ఉండండి.ఎమర్జెన్సీ కాంటాక్ట్‌లు: ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్‌లను కలిగి ఉండండి మరియు సమీపంలోని షెల్టర్ లేదా సురక్షిత ప్రాంతం యొక్క స్థానాన్ని తెలుసుకోండి.మా బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి మరియుఏవైనా అత్యవసర పరిస్థితులకుప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి క్కరిభద్రతనునిర్ధారించడానికి ఈ మార్గదర్శకాలను అనుసరించడంలో నివాసితులందరి సహకారాన్ని మేము అభ్యర్థిస్తున్నాము.ఏదైనా సహాయం కోసం లేదా అత్యవసర పరిస్థితులను నివేదించడానికి, దయచేసి పోలీస్ స్టేషన్ లేదా ఏఎస్పీ ఏటూరునాగారంను సంప్రదించండి.సురక్షితంగా మరియు అప్రమత్తంగా ఉండండి.శివం ఉపాధ్యాయ, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ఏటూరునాగారం ములుగు జిల్లా.

## పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు



దోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 05 నిజం న్యూస్ మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండలం లో సీతారాం తండ, బాలిం ధర్మారం,ఉల్లేపల్లి, ఎల్లంపేట జమ్మికుంట తండ, చిల్లంచర్ల బుర్కి తండ, తానంచెర్ల గ్రామాలలో మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకులల్లో మరిపెడ మున్సిపాలిటీ 13 వార్డు మరియు మైనారిటీ కాలనీ ల లో వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాల్లో మొత్తం 280 మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి ,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సిరి, సాయి శ్రీ,సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు,నర్సయ్య ఏఎన్ఎమ్స్ , పద్మ, రాములమ్మ, మోహినమ్మ, నాగమణి, శ్రీదేవి ఝాన్సీ,రోజమణి,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన సిపి

రామగుండం సెప్టెంబర్ 5,నిజం న్యూస్. నిందితులకు శిక్ష పడటం లో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనది అన్ని గౌరవ కోర్ట్ లలో వీసీ ద్వారా అండర్ ట్రయల్ ఖైదీలను ప్రవేశపెట్టాలి: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి గారు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...డిజిపి ఆధ్వర్యంలో జరిగిన హై లెవెల్ కమిటీ మీటింగ్ తరువాత డిజిపి యొక్క ఆదేశాల మేరకు గౌరవ కోర్ట్ లలో అండర్ ట్రయల్ ఖైదీలని నేరుగా..జైలు నుండి పోలీసు ఎస్కార్ట్ ద్వారా కాకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రవేశపెట్టాలని కోర్ట్ కానిస్టేబుల్ లకు సూచించడం జరిగింది. దీనివలన పోలీసుల యొక్క పని భారం తగ్గుతుందని దాని ద్వారా సమయం ఆదా అవుతుందని నేరస్తులు జైలు నుండి గౌరవ కోర్టుకు తీసుకువెళ్లే సమయంలో.. పారిపోయే అవకాశం కూడా ఉండదని అన్ని గౌరవ కోర్టులలో వీసీ ద్వారానే అండర్ ట్రయల్ ఖైదులను ప్రవేశపెట్టాలని, అదేవిధంగా నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షలను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సిపి



కోర్టు లైజన్ మరియు కోర్టు డ్యూటీ అధికారులకు సూచించడం జరిగింది. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు.ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని,షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్,పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని,నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి.కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్,సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని,కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని,కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు,వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు.కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు.భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు.అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు,ఎసిపి ప్రతాప్,సురేంద్ర సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి,ఆర్ ఐ లు దామోదర్,వామన మూర్తి,సంపత్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కై ఎం సిపిఐ ( యు ) సమరభేరి

**- నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో పర్యటించిన ఎం సిపిఐ ( యు ) నేతలు**

**- గ్రామంలో తిష్ట వేసిన సమస్యలను గ్రామ కార్యదర్శికి వినతి పత్రం ద్వారా అందజేత**




నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 5(నిజం న్యూస్ )గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాటి పరిష్కారం కోసం ఎం సిపిఐ (యు ) పార్టీ సమరభేరి మోగించింది . ఈ మేరకు గురువారం రోజున నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో ఎంసీపీఐ ( యు ) నేతలు పర్యటించారు .గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు .అనంతరం పార్టీ "నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి " మాట్లాడుతూ ,కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని ,గ్రామంలో అనేక రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదన్నారు . వీధిలైట్లు లేకపోవడం మూలంగా రాత్రి వేళల్లో , విషపురుగులు వచ్చి ప్రజలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు .సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న క్రమంలో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని , గ్రామపంచాయతీ సిబ్బంది , స్పెషల్ ఆఫీసర్లు చొరవ తీసుకొని గ్రామాల్లో ఈగలు దోమలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం , శానిటేషన్ కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వారు కోరారు .ఏఎన్ఎం ప్రజలకు అందుబాటులో ఉండాలని , ఐదారు గ్రామాల ఇన్చార్జి ఇవ్వడం మూలంగా వారికి సమయం సరిపోవడం లేదన్నారు .ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ ( యు ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ,జిల్లా కమిటీ సభ్యులు కే శెట్టి సదానందం , మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య , ఆకుల రాజేందర్ , కందికొండ సాంబయ్య , గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు .

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలుఇవ్వాలి

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 5(నిజం న్యూస్ ) అధిక వర్షాలతో వరంగల్ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు కనీసం 30 వేల రూపాయల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని ఎం సిపిఐ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ అలాగే ప్రభుత్వ హామీ ప్రకారం భేషరతుగా రైతుల రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని కుంటి సాకులతో అర్హులైన రైతుల రుణాలను మాఫీ చేయకపోవడం సరైనది కాదని అన్నారు. ఈరోజు స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ జన్ను రమేష్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్ని ఆశలతో గత ప్రభుత్వాన్ని ఓడించి కొత్తగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఆశలను అడియాశలు చేసే విధంగాపాలనకొనసాగించడం సరైంది కాదని ఈ క్రమంలో రుణమాఫీ పై ఆశతో రైతన్నలు ఓట్లేసారని కానీ కుంటి సాకులతో రైతుల అందరి రుణాలు మాఫీ చేయకపోవడం అన్యాయమని ఇప్పటికైనా బేషరతుగా కుంటి సాగుల్ని చూపకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సొసైటీలలో జరుగుతున్న అవినీతి అవకతవకలను అరికట్టి సంబంధిత బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. అధిక వర్షాలతో వివిధ వర్గాల ప్రజానీకం అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలను వేస్తే చేతికందే దశలో అధిక వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని అందుకని నష్టపోయిన రైతులకు ఎకరానికి కనీసం 30 వేల రూపాయల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని నిరాశ్రయులైన ప్రజలకు తగిన సహాయం అందించాలని కోరారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వర్షాలతో నష్టపోయిన వారిని, పంటలను సందర్శించి ప్రభుత్వం తీసుకువచ్చేలా కార్యచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు కన్నం వెంకన్న మండల నాయకులు హత్యా నాయక్ జన్ను సాంబయ్య శీను గోర్మియా కళావతి తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం పోలీస్ స్టేషన్ పరిధి సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన రామగుండం సీపీ



రామగుండం సెప్టెంబర్ 5, నిజం న్యూస్. ప్రజలందరూ సంయమనం పాటించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ పుకార్లు,వదంతులు నమ్మవద్దు:పోలీస్ కమీషనర్ ఏం. శ్రీనివాస్ ఐపిఎస్.రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, జైనూర్ లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో కమీషనరేట్ పరిధిలో ఆదివాసీ గూడాలు కలవు.ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా,లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు భాగంగా కవ్వాల్, లోతోర్రే,దేవుని గూడా,కిష్టా పూర్ గ్రామాలను సందర్శించి ప్రజలు యువత మరియు గ్రామ పెద్దలతో,ఆదివాసీ సంఘాల నాయకులతో మాట్లాడడం జరిగింది. ప్రజలందరూ సంయమనం పాటించాలని సూచించారు.ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని కమిషన్ పరిధిలో ఏ పోలీస్ స్టేషన్లో అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.అలా కాకుండా ధర్నాలు రాస్తారోకోలు కి పాల్పడడం చట్టాన్ని చేతిలోకి తీసుకొని గొడవలకు అల్లర్లకు పాల్పడడం చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులు నమ్మవద్దని సూచించారు.ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో జైనూర్ ఉందని తెలిపారు.సోషల్ మీడియా నందు వదంతులను వ్యాప్తి చేసే వారిపై మరియు గ్రూప్ అడ్మిన్ లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటివరకు ప్రజలందరూ పోలీసు వారికి సహకరిస్తున్నారని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరారు. సిపి వెంట ఆర్ఐ లు సంపత్,వామన మూర్తి,ఎస్ఐ జన్నారం రాజవర్ధన్ ఉన్నారు.

## కల్యాణలక్ష్మి, చెక్కులు పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 5: భూపాలపల్లి జిల్లాలోని వివిధ మండలాలకు, వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం నాడు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళ్యాణ లక్ష్మి పథకాలు కూడా నేరుగా ప్రజా ప్రభుత్వంలో లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద,నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మేట వేసిన రైతుల పొలాలకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి





**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.**

కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 05:చెరువులు కుంటలు తెగి మట్టి ఇసుక మేట వేసిన పొలాలకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అతి భారీ వర్షాల వలన అయ్యగారిపల్లి కందికొండ మోదుగుల గూడెం సూదనపల్లి చెరువులు కుంటలకు గండిపడగా సిపిఐ బృందం పరిశీలించి,ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...ఎడతెరిపి లేని అతి భారీ వర్షాల వలన చెరువులకు గుంటలకు గండిపడి ఇసుక మట్టి పొలాలలో మేట పెట్టడం వలన ఎకరా,రెండు ఎకరాలు ఉన్న దళిత,గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయారని,మేట మట్టిని తీసివేయడానికి భారీగా ఖర్చు కావడమే కాక వానాకాలం, యాసంగి పంటను నష్టపోవడం జరుగుతుంది కాబట్టి అట్టి రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని, మత్స్యకారులు చెరువులలో పెట్టుబడి పెట్టి చేపలు పోయడం, గండి పడటంతో చేపలన్ని వెళ్ళిపోయి తీవ్రంగా నష్టపోయారు తగు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అతి వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి వ్యవసాయ అధికారులు సర్వే చేసి ఎకరాకు పదివేల నష్టపరిహారం ఇవ్వాలని, కూలిపోయిన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని కోరారు. తెగిన చెరువులు కుంటలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,బుర్ర సమ్మయ్య,కన్నె వెంకన్న,పోలేపాక వెంకన్న, కందుల యాకయ్య,బొల్లు వెంకన్న,గజ్జి. చంద్రయ్య,జి. అనిల్,నరేష్,నర్సింగం,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు డివిజన్ లో విద్యుత్ శాఖ భారీ నష్టం



దోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 05 నిజం న్యూస్ భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రుర్ డివిజన్ లో విద్యుత్తు శాఖకి తీవ్ర నష్టం వాటిల్లినట్టు కార్పొరేట్ కార్యాలయ చీఫ్ ఇంజనీర్ (నోడల్ అధికారి) కే ఎన్ గుట్టవెల్లడించారు. ఈ భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మహబూబాద్ జిల్లాలోనే అత్యధికంగా విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తొర్రుర్ డివిజన్ పరిధిలోని మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి, బీచ్ రాజు పల్లి,సీతారాం తండా తో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. పోల్స్,విరిగిన ట్రాన్సుర్మర్స్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు,డిటిఆర్ లు వరదలకు దెబ్బతిన్నాయన్నారు.తోర్రుర్ డివిజన్ పరిధిలో మొత్తం 33 కేవీ 38స్తంభాలు,11కేవీ 366 స్తంభాలు,విరిగిపోయన్నారు. 11మీటర్ల స్తంభాలు 400 స్తంభాలు రవాణా కావలిసిందన్నారు. 107 ట్రాన్సుర్మర్స్ వరదల్లో మునిగిపోయాయి.స్తంభాలు ,ఏర క్షన్ చేయాలి మొత్తం సుమారు కోటి రూపాయలు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.ఆయన వెంట తొర్రుర్ డివిజనల్ ఇంజినీర్ మధుసూదన్,మరీపెడ ఏ ఈ పావని సిబ్బంది ఉన్నారు.

## అన్ని వృత్తులలోకెల్లా పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి


### - గుగులోత్ అర్జున్ ప్రధానోపాధ్యాయులు ఎంపీపీ ఎస్ సీతారాంపురం



డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 05 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాల అధ్యాపక బృందం పూలమాలతో నివాళులర్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్ల పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి అని అటువంటి ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత మైనటువంటి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను విద్యార్థులందరు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్, లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్ కుమార్, ఆదిలక్ష్మి, కవిత విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభా కాంక్షలు

### - ఎమ్మెల్యే మురళి నాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,( నిజం న్యూస్). విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం. గా ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులది బాధ్యత చాలా గొప్పది. దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టడంలో, రాష్ట్ర సాధన ఉద్యమంలో అధ్యాపకులది కీలక పాత్ర. అలాంటి గురువులను ప్రజాప్రభుత్వం సమున్నతంగగౌరవిస్తోంది .సమాజంలో సమున్నత పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల కోసం 15 ఏళ్లుగా పెండింగ్‌లో పదోన్నతిసమస్యనుపరిష్కరి%శీ% చాము. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టడం, నియామకాల కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయడం వంటి ప్రభుత్వం అనేక నిర్ణయాలుతీసుకున్నము. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ఉపాధ్యాయ సమాజం విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింతఅంకితభావంతోపనిచేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యేమురళినాయక్పిలుపునిచ్చారు.

## రాముల వారిని దర్శించుకున్న మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,( నిజం న్యూస్) గురువారం భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. అనంతరం బలరాం నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల వల్ల ఖమ్మం ,ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో వాగులు వంకలు పొర్లి తీవ్ర నష్టం జరిగిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొన్నారన్నారు. ఈ సమస్యలన్నీ వెంటనే తీరి మామూలు స్థాయికి వచ్చేలా చూడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని సీతారామచంద్రస్వామిని వేడుకున్నట్లు బలరాం నాయక్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి గూడూరు సీఐ

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 05 (నిజం చెబుతాం) గూడూరు మండల ప్రజలకు గూడూర్ సర్కిల్ పోలీస్ వారి విజ్ఞప్తిగత వారం రోజులు వర్షాలకు గోడలు నానివుండటంవల్లనగోడలుకులేఅవకాశంవుంకావూనతగుజాగ్రత్తలుతీసుకోవాలనిసూచించారు గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా మన మహబూబాబాద్ జిల్లాలో భారీ స్థాయిలో నష్టం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే కొద్దిపాటి జాగ్రత్తలు పాటించవలసి ఉందిదయచేసి ఎవరు కూడా అత్యవసరం అయితే తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదువర్షాలు పూర్తిస్థాయిలో తగ్గేవరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిది. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటే ప్రయత్నం చేయవద్దు. కరెంట్ తీగలను, తడిగా ఉన్న పోల్స్ ను ముట్టుకునే ప్రయత్నం చేయవద్దు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించడం ప్రమాదకరం. అట్టి ఇండ్లలో నివసించేవారు పోలీసు వారికి సమాచారం ఇచ్చినట్లయితే



పునరావాస చర్యలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. గర్భిణీ స్త్రీలు మరియు అత్యవసర వైద్య సహాయం పొందవలసిన వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి పోలీసు వారిసహకారంతీసుకోగలరు. వాహనదారులు తమ వాహనాలను వేగంగా నడపరాదు. అరిగిన టైర్లు ఉంటే అట్టి వాహనాలను ఉపయోగించరాదు వాహనాలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులను దాటించే ప్రయత్నం చేయరాదు. దూరమైన సరే సురక్షిత మార్గాన్ని ఎంచుకోవాలి ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే 100 డయల్ చేసి పోలీస్ వారి సహాయం పొందగలరు.

## ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

రామగుండం సెప్టెంబర్ 5, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:రామగుండం పారిశ్రామిక కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు. రామగుండంలో 800 మెగావట్ల పవర్ ప్లాంట్ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబ వారి సహకారం మరువలేనిది అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. నేను చదువుకున్న రామగుండం జడ్పీ హెచ్ ఎస్ స్కూల్ డెవలప్మెంట్ కోసం రెండు కోట్ల,40 లక్షల కేటాయించడం జరిగింది. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. గురువారం రామగుండం జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్లో లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి, ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ... తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా..వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్



జన్మదినం పురస్కరించుకొని, ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి, వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది, ఈ విద్యార్థులు నా వారు



అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు12 వందల కోట్ల రూపాయలు ఇచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అయోధ్య సింగ్, ఉపాధ్యాయులు విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దాట్ల హై స్కూల్ లో ఘనంగా గురుపూజోత్సవం

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,( నిజం న్యూస్). మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన స్థానిక ఎం ఎల్ ఏ శ్రీ డా. జాటోతు రాంచంద్రునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డా. సర్వేపల్లీ రాధా కృష్ణన్ జన్మదినం సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్నీ జరుపు కుంటున్నామని, ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని నేను, ముఖ్య మంత్రి లాంటి ఎందరో గొప్పవాళ్లు ప్రభుత్వ పాఠశాల్లో చదువుకొన్న వాళ్ళమే అని, చదువుతో పాటు అట పాటల్లో ముందు ఉండాలని, మీరు కష్ట పడి ఇప్పుడు చదువుతే ఆ తరువాత మీరు సుఖపడుతారని, భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదిగి దేశానికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తారని వివరించారు. అనంతరం ఇటీవల వచ్చిన వరదల వల్ల పాఠశాలలో వచ్చిన



నష్టాన్ని హైస్కూల్ మరియు పి ఎస్ హెచ్ ఎమ్ రాత పూర్వకంగా వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. తరువాత హై స్కూల్, పి ఎస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మండల అధికారులు, ఉపాధ్యాయ్యినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లను ఆయాలను ఆదుకోవాలి

### - ప్రాజెక్టు కార్యదర్శి సమ్మెట లలిత



డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 05 నిజం న్యూస్ అంగన్వాడి టీచర్లను ఆయాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ని (ఐటియు) మరిపెడ ప్రాజెక్టు కార్యదర్శి సమ్మెట లలిత ప్రభుత్వాన్ని గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వరద తీవ్రత తో ముంపు గురైన అంగన్వాడి టీచర్లను ఆయాలను కలిసి వారికి మనోధైర్యం చెప్పి సరుకులు అందజేశారు . ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరిపెడ ప్రాజెక్ట్ కార్యదర్శి సమ్మెట లలిత మాట్లాడుతూ పంట నష్టపోయిన వారికి సర్వేలు చేసి పశువులు గొర్రెలు మేకలు నష్టపరిహారం ఇవ్వాలని ఇండ్లుకూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గ్రామంలో పారిశుద్ధ్య అభివృద్ధి చేయాలని వ్యాధులు అంటు రోగాలు చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా రాకుండా చర్యలు గైకొనాలని ప్రభుత్వ అధికారులను అప్రమత్తంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు రమ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## అభినవ్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సేంద్రియ వ్యవసాయం సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించడానికి వచ్చిన త్రిపుర గవర్నర్ఇంద్రసేనారెడ్డి

### - గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. జిల్లాఎస్పీ.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి, పర్యటనకు వచ్చిన త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి,ని మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, తదితరలు, అభినవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు, సేంద్రియ వ్యవసాయం సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించడానికి వచ్చిన త్రిపుర గవర్నర్ శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి, మాట్లాడుతూ, ప్రధానమంత్రి డ్రోన్ పథకం ద్వారా సులభతరమైన పద్ధతిలో వ్యవసాయం చేయడం కోసం సబ్సిడీ ద్వారా డ్రోన్ తదితర పరికరాలను అందజేయడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుత కాలంలో ప్రకృతి వ్యవసాయం చాలా అవసరమని, ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని అన్నారు, ప్రతి ఒక్కరు సేంద్రియ ఎరువులు ద్వారా పండించిన పంటలను తీసుకోవడం వలన ఆరోగ్యంగా దృఢంగా ఉంటారని ఆయన తెలిపారు, పూర్వకాలంలో ఇదే పద్ధతులనుకొనసాగించారన్నారు,పడిపశు సంపద కలిగిన కుటుంబాలు చాల సంతోషంగా ఉంటాయని తెలిపారు,




త్రిపుర ఇతర రాష్ట్రాలలో ఆర్గానిక్ పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు, ప్రధానమంత్రి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని ఆయన చేసే ప్రతి కార్యక్రమాల్లో ఆర్గానిక్తో కూడిన వంటకాలు భోజనం కల్పిస్తారని అన్నారు, అంతకుముందు డ్రోన్ టెక్నాలజీతో ఆధునిక వ్యవసాయ పద్ధతులను చేపడుతున్న గుగ్రం, మమత, కుంట అమృత చేస్తున్న కార్యక్రమాలనుఅభినందించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్డీవో అలివేలు, కార్యక్రమం నిర్వాహకులు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయాలి



### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### - పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో 2 వేల విగ్రహాల తయారీ

సిరిసిల్ల, సెప్టెంబర్ 5(నిజం చెపుతాం) పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో తయారు చేసిన 2 వేల మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలు, ఆయా గ్రామాల్లో విగ్రహాలు పంపిణీ చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ భిక్షపతి, జీఎం ఇండస్ట్రీస్ భారతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,( నిజం న్యూస్). గురుపూజోత్సవం సందర్భంగా సమీకృత కలెక్టరేట్ సముదాయ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు గురువారం ఘనంగా సన్మానం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా మెజిస్ట్రేట్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ పోరిక బలరాం నాయక్, అడిషనల్ కలెక్టర్లు లెనిన్ వత్సల్ టాప్పో, డేవిడ్ పాల్గొని అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఉపాధ్యాయ వృత్తి అన్నది ఒక ఉద్యోగం కాదు, ఒక సేవా సంబంధించిన వృత్తి అని ఉపాధ్యాయుడు విద్యార్థులనుసన్మార్గంలోనడిపించేశక్తిఉపాధ్యాయులకుఉంటుందని, మంచి ఉపాధ్యాయులు జీవితాంతంకొనియాడపడతారని, ప్రతి ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడవాలని, వారు చెప్పిన మార్గంలో ఉపాధ్యాయులు నడుచుకోవాలని, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించుటలో ఉపాధ్యాయుల కీలక పాత్ర అని, తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే బాధ్యత తీసుకోవాలని అన్నారు. అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పదిమంది కాకుండా ఇంకా జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడుఅంకితభావంతో పనిచేయాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ. ప్రపంచంలో మంచి సమాజాన్ని నిర్మించే అవకాశం ఒక ఉపాధ్యాయులకే ఉంటుందని, ఈ వృత్తి ఒక పవిత్రమైనదని, మీరు ఈ వృత్తిలో ఉన్న అందుకు చాలా అదృష్టవంతులని, విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మీ చేతులపై ఉన్నదని కోరారు. అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ డేవిడ్ మాట్లాడుతూ. ఉపాధ్యాయులందరూ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ఉత్తమ సేవలను అందించి, విద్యార్థులు వారి తల్లిదండ్రుల మన్నలను పొందాలని కోరారు, అలాగే అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూఆదర్శవంతమైనసమాజాన్నినిర్మించుటలోఉపాధ్యాయులదే కీలక పాత్రను కొనియాడారు. జిల్లావిద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్ మాట్లాడుతూ, జిల్లాలో విద్యాశాఖలో జరుగుతున్న ప్రగతిని వివరిస్తూ గత సంవత్సర కంటే ఈ సంవత్సర మరింతగా కృషిచేసి రాష్ట్రంలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం పదిమంది అవార్డు గ్రహీతలకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, రాము, పుల్ చంద్, శ్రీదేవి ఏసీజీఈ శ్రీరాములు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చిరాం, కోఆర్డినేటర్లు విజయ్ కుమారి పూర్ణచందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యయుడికి ఘన సన్మానం



గంబీరావుపేట సెప్టెంబర్ 5(నిజం చెపుతాం ) ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని 2024 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిలిచిన కె.రవి ఎస్.ఏ.ఇంగ్లీష్ - జెడ్పి.హెచ్.ఎస్ ఉర్దూ మీడియం గంభీరావుపేట్ గారిని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,మరియు జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ శాలువా మరియు మొమెంటుతో ఘనంగా సత్కరించారు రవి గారికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి . దేవయ్య గారు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధినే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



### - ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5,( నిజం న్యూస్)ప్రజా పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడ బిడ్డల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టుగా తెలిపారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గంలోని వీఎన్ఆర్ గార్డెన్స్‌లో 82 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో రజిత పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు అనేక రకాల సంక్షేమ పథకాలలో పెద్ద పీట వేస్తున్నట్టుగా చెప్పారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు ఇతర ఉపాధి అవకాశాలను కల్పిస్తూ మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.

## ఘనంగా శ్రీ చైతన్య లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### - వేడుకల్లో పాల్గొన్న స్కూల్ కరస్పండెంట్ బిడారి సతీష్



వెల్గటూర్ సెప్టెంబర్ 05(నిజం న్యూస్ )జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ పూలమాలవేసి ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎండి.శహిదొద్దీన్ మాట్లాడుతూ ప్రతి ప్రతి సంవత్సరం ఈరోజు భారతదేశమంతటా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. భారతదేము రెండవ రాష్ట్రపతి తెలిపారు. ఒక సామాన్య టీచర్ అంచలంచలుగా ఎదుగుతూ భారత దేశానికి ప్రథమ పౌరుడు కావడం అనేది మామూలు విషయం కాదు ఉపాధ్యాయులైన విద్యార్థులైన దృఢ సంకల్పంతో కృషి చేస్తే సాధ్యం కానిది ఉండదని తెలిపారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కి వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ అని తెలిపారు. త దనంతరం విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, అంజలి,కార్తీక, సమత,నవ్య, వి. శిరీష, మంజు భార్గవి,శ్రీ లేఖ, సాహితీ, మమత, శిరీష, అనుష,స్వప్న, సువర్ణ, వనజ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం అందించడం మా అదృష్టం

### - కొత్తకోట రియల్ ఎస్టేట్ సొసైటీ అధ్యక్షులు పెంటన్న యాదవ్




దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 5 (నిజం న్యూస్): మున్సిపల్ పట్టణ కేంద్రంలోని భవాని మాత ఆలయ శిఖర నిర్మాణంలో భాగంగా కొత్తకోట రియల్ ఎస్టేట్ మిత్ర బృందం ఆలయ అభివృద్ధికి 6600 రూ,, విరాళం అందించడం జరిగిందని కొత్తకోట రియల్ ఎస్టేట్ సొసైటీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ అన్నారు. అందరీ మేలు కోరే జగన్మాత.. గ్రామ పట్టణ ప్రజల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమైన జగత్ జనని అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహాయం అందించడనికి మా అందరికీ అవకాశం దొరకడం నిజంగా మాందరి అదృష్టం కాబోలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ గ్రూప్ అధ్యక్షుడు దేశి పెంటాన్న యాదవ్ , వెంకటాన్న గౌడ్,రామచంద్రారెడ్డి,వెంకటేష్ యాదవ్, సిరిగిరి ఈశ్వర్, కురుమూర్తి యాదవ్ భాస్కర్ ముదిరాజ్ ప్రేమ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డా. పట్లోళ్ల.సంజీవ రెడ్డి




సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 05(నిజం చెపుతాం ) సంగారెడ్డి జిల్ల కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించినటువంటి ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానొత్సవ పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల. సంజీవ రెడ్డి శాసనసభ్యులు అనంతరం ఏమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమాజం లో గొప్ప వృత్తి అంటేనే ఉపాధ్యాయ వృత్తి మరియ దేశం లో ఎంత పెద్ద పదవిలో ఉన్న వరయినా సరే ఊపధ్యాయుల సహకారం ఉంటేనే వారు అంత స్థాయికి ఎదగాగలుగుతారు మరియూ మా ప్రభుత్వ మరియ. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు అన్ని ఏమ్మెల్యే అన్నారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులను బహుకరించారు మరియు ఈ కార్యక్రమం లో ఏమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అడిషనల్ కలెక్టర్ చంద్ర శేకర్, డి ఈ ఓ వెంకటేశ్వర్లు, మరియు, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ , టి జీ ఎచ్ సీ ఛైర్మెన్ నిర్మల జగ్గా రెడ్డి,మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గురుపూజోత్సవ ఉత్సవాలు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05 సమాజ పరివర్తనలో విధ్య అగ్రభాగాన ఉంటుందని అలాంటి విద్యను బోధించే ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్బోధించారు.డా. సర్వేపల్లి రాధా కృష్ణ జన్మ దినం అయిన సెప్టెంబర్ 5 గురువారం రోజు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సర్వే పల్లి రాధ కృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి హెూదా లో పని చేశారని వారి పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుపుతూ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.మనిషి తనకు తాను సంస్కరించుకొని సమాజ పురోభివృద్ధికి పాటు పడే విధంగా ఉత్తమ వ్యక్తులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని కొనియాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటున్నారని అందులో కేవలం 22 లక్షల మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యాదిస్తున్నారని మిగిలిన వారంతా ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల రూపాయలు వసూలు చేసి అరకొర చదువులు చెబుతుంటే .. ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇటీవలే ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించి బదిలీలు సైతం పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. తనకు వచ్చే 10 కోట్ల బడ్జెట్ తో పాటు సి.ఎస్.ఆర్ ఫండ్ సైతం విద్య, వైద్యానికే ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు.ప్రభుత్వం తరఫున అన్ని చేస్తున్నాం కాబట్టి ఉపాద్యాయులు నిబద్ధత పని చేసి నాన్యమైన విద్యను బోధించాలనీ కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, విద్యార్థులకు ప్రేరణ కల్పించాల్సిందిగా సూచించారు. మధ్యతరగతి కుటుంబంలో లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ విద్యాలయాల్లో పిల్లలను చదివించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అందువల్ల పిల్లలు వారి తల్లిదండ్రులలో తరచు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. సమాజాన్ని సంస్కరించే వ్యక్తులుగా ఉపాద్యాయులు నిలవాలని వారి అవసరాలు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అప్పుడప్పుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలకు వెళ్ళాలని తద్వారా తమ మనస్సుకు విశ్రాంతి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టింది తమిళనాడులోని తిరుత్తనూర్ లో అయిన ఆయన మన తెలుగువాడు అని గర్వంగా చెప్పుకొచ్చారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సర్వేపల్లి కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నారన్నారు. స్వాతంత్రం వచ్చాక ఉపరాష్ట్రపతి గాను రెండవ రాష్ట్రపతి గాను పనిచేశారని కొనియాడారు. ఉపాద్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణనీ స్ఫూర్తిగా తీసుకోవాలని తమవృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలు తమ ఉపాధ్యాయులను అనుకరిస్తారని అందువల్ల ఉపాధ్యాయులు ఉత్తములుగా ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వనపర్తి జిల్లాను విద్యలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు సమాజాన్ని తీర్చిదిద్దే గొప్ప అవకాశం ఉన్నందున దానిని సద్వినియోగ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద దాదాపు 500 పాఠశాలకు 13.50 కోట్ల నిధులతో మౌలిక వసతులు కల్పించిదన్నారు. ఉపాధ్యాయుల నుండి సమాజం ఎంతో ఆశిస్తుందని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. తమ గురుతర బాధ్యతలను విస్మరించకుండా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని విద్యార్థులకు పాఠాలు భట్టి పట్టేవిధంగా కాకుండా అర్థం అయ్యే విధంగా బోధించాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి వెన్నుముక లాంటి వారని ఉత్తమ సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యులదేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా నుండి ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపికైన 52 మంది ఉపాధ్యాయులను మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ శాలువాలు, మెమోటోలతో సన్మానం చేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ పి. మహేష్, మోటివేటర్ భాస్కర్ గుప్త, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత



(నిజం న్యూస్) పెద్దమందడి మండలం రిపోర్టర్ సెప్టెంబర్ 05 మానవత్వం చాటిన బాల్యమిత్రులు పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కానపురం గోపి అనారోగ్యంతో బుధవారం ఆకస్మిక మృతి చెందడం జరిగింది. తనతో పాటు కలిసి పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు గోపి ఆకస్మికంగా మృతి చెందడంతో స్నేహితులు చలించిపోయారు. 2003–2004 బ్యాచ్ మేట్స్( పదవ తరగతి) స్నేహితుని కుటుంబానికి మేమున్నామంటూ భరోసా కల్పించి స్నేహితులందరూ కలిసి గోపి కుటుంబానికి అండగా నిలిచారు. చిన్ననాటి స్నేహితుడి చనిపోవడంతో స్నేహితులందరూ కలిసి మానవత్వ దృక్పథంతో గోపి కుటుంబానికి 50000/- యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. స్నేహమంటే కేవలం స్కూళ్లు, కాలేజీలు దాటి వరకే కాదు మనం ఈ లోకాన్ని విడిచి వెళ్లిన తర్వాత కూడా తోడు ఉంటుందని చాటి చెప్పారు. ఈ సృష్టిలో ప్రతి బంధాన్ని ఆ దేవుడే నిర్ణయిస్తాడు. అయితే ఒక స్నేహితులను మాత్రం మనమే ఎంచుకుంటా. కేవలం సంతోషంలోనే కాదు, కష్టాల్లోనూ తోడుండే వాడే స్నేహితుడు. ఏ బంధం లోనైనా స్వార్థం ఉండొచ్చు కానీ స్నేహంలో మాత్రం ఇలాంటి స్వార్థాలు ఉండవని చెబుతుంటారు దానిని స్నేహితులు నిరూపించారు. స్నేహమంటే ఇదేరా అని నిరూపించారు. అన్ని విధాల గోపి కుటుంబానికి అండగా ఉంటామని చిన్ననాటి స్నేహితులు హామీ ఇచ్చారు. గోపి చిన్న కూతురు పేరు మీద 50000/- వేల రూపాయలు డిపాజిట్ చేస్తామని తెలిపారు. గోపి మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని స్నేహితులు కల్పించారు.ఈ కార్యక్రమంలో నక్కల సుజాత, ఇర్కిచెట్టి సుజాత, ఎం.వేణు యాదవ్, కన్నె నరసింహ, ఏ.తిరుపతయ్య, విష్ణు, ఏ. నాగేశ్వర్, ఏ.రాఘువ, జి.హరినాథ్, పి. ఆంజనేయులు, సత్యనారాయణ, రామకృష్ణ, సి. నాగరాజు, డి. ధర్మేందర్, సి.శ్రీనివాసు, డి.రాఘవేంద్ర, కార్తీక్ గౌడు, జి.మన్నెంకొండ, నరేష్, కిషోర్, మహేష్, బాలకృష్ణ, కురుమూర్తి, పి.నాగార్జున,ఇస్మాయిల్, రాకేష్, తెలుగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు సంత స్థలంను పరిశీలించిన: అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



(నిజం న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05 పెబ్బేరు సంత స్థలం పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. సంత స్థలం కాపాడడానికి అందరూ రాజకీయాలకు అతీతంగా ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే మూడునాళ్ళ ముచ్చటైన మీ, మీ పదవులకు రాజీనామాలు చేయాలని ఛైర్మన్,వైస్ ఛైర్మన్ , కౌన్సిలర్లు అందరికీ పిలుపునిచిన ఐక్యవేదిక. నిజానిజాలను ప్రజలకు అర్థం చేయించాలనే ఉద్దేశంతో పెబ్బేరు పట్టణానికి వచ్చి సంతస్థలం పరిశీలించి దాని పూర్వాపరాలు అన్ని కూడా ప్రజలకు నాయకులకు వివరిస్తున్న ఐక్యవేదికవేలమంది జీవనాధారం, లక్షల మంది వ్యాపారం చేసుకునే పెబ్బేరు సంతను ప్రజలకు అంకితం చేయడానికి జిల్లా కలెక్టర్ గారు, ఎమ్మెల్యే గారు, ప్రణాళిక బోర్డు వైస్ ఛైర్మన్ గారు, మాజీలు అందరూ ఏకమై యజమానులతో మాట్లాడి ప్రజలకు చెందేలా చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది ఈ మధ్యన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జిలు ఇచ్చిన పిలుపు మేరకు చట్టాలతో చేయలేనివి సయోధ్యతో చేయొచ్చు అని పిలుపునిచ్చారు. అలాగే ఎక్కడో భూత్పూర్ దగ్గర ఉన్న కర్వేన ప్రాజెక్టు లో పొలం పోయిందని వనపర్తి కలెక్టర్ ఆఫీస్ సమీపంలో అతి విలువైన 24 ఎకరాలు రామారావు అనే వ్యక్తికి కట్టబెట్టారు. మరి వేల కుటుంబాలు ఈ సంత స్థలం పై ఆధారపడి జీవిస్తూ ఉన్నారు వారికి సంత స్థలం ఇవ్వడానికి ఏమి చేయాలి? ఆలోచించాలని, దానిపై రాద్ధాంతం చేయకుండా అవతలి వారితో హైకోర్టు తీర్పు ద్వారా వారి సూచన మేరకు మాట్లాడి రాజీ మార్గంలో సాధించాలని మాత్రమే మేము వేడుకుంటున్నాం.అంతిమంగా సంతస్థలాన్ని ప్రజలకు, సంత వ్యాపారస్తులకు స్వంతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దీనిపై ఇప్పటి వరకు స్పందించని అధికారులకు ప్రజాప్రతినిధులకు హెచ్చరికలు చేస్తున్నాం. దీనిపై పెబ్బేరు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు ముందుకు వస్తే నేను ఆమరణ నిరాహారదీక్షకు వారితోపాటు సిద్ధమవుతానని సతీష్ యాదవ్ పిలుపుఇచ్చారు.అక్కడి నుండి వెళ్లి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు బి.ఎస్.పి నాయకులు, టిడిపి, కాంగ్రెస్ , టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

## ప్లాట్ డాక్యుమెంట్ దొరికినచో ఇవ్వాలని విజ్ఞప్తి

**వనపర్తి పట్టణానికి చెందిన పి రవికుమార్ శెట్టి తండ్రి పేరు పి లక్ష్మయ్య శెట్టి గారికి చెందిన డాక్యుమెంట్ నెంబర్ 2054/90 వనపర్తి కొత్త బస్టాండ్ ఆవరణంలో మిస్ అయినది ఎవరికైనా దొరికినచో నా యొక్క ఫోన్ నెంబర్9010702688 కు తెలియపరచాలని మిమ్ములని విజ్ఞప్తి చేస్తున్నాను.**

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05 వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ గారు మాట్లాడుతూఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవం శు భాకాంక్షలు సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయుడిగా తత్వవేత్తగా రచయితగా రాజనీతిటజ్ఞుడిగా భారతీయ తత్వాన్ని ప్రపంచానికి చాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అలాంటి గొప్ప మహెూన్నత వ్యక్తి జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం గురువులందరికీ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ విద్యార్థులకు తీర్చిదిద్దడంలో ప్రత్యేక చొరవ తీసుకుంటూ విద్య లేకపోతే సమాజంలో బతకడం చాలా కష్టం విద్యార్థులు చదువుకుంటేనే సమాజంలో గొప్ప పేరు ప్రతిష్టలు గౌరవం దక్కుతుంది ఈ సమాజంలో చదువు లేకపోతే ఎవరికీ గౌరవం లేదు చదువు ఉంటేనే మనము బ్రతకడానికి అన్ని అవకాశాలు వస్తాది విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే తల్లిదండ్రులు విద్యార్థులకు చదువు నేర్పించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాళ్లను విద్యావంతులుగా తయారు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు కావున ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలుకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ సత్యమ్మ శరవంద బి వెంకటేశ్వర్లు విభూతి నారాయణ నక్క రాములు జంపన్న పాషా నాయక్ లక్ష్మీ రవి యాదవ్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరి ఆదిత్య శశాంక్ సాగర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## దేశ భవిష్యత్తుని నిర్ణయించేది ఉపాధ్యాయులే




### - రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుధాకర్.
### - సమాజ నిర్మాణ కర్తలు అధ్యాపకులు ప్రిన్సిపాల్ రామిరెడ్డి.




కల్వకుర్తి పట్టణం సెప్టెంబర్ 05 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): -కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రిటైర్డు ప్రిన్సిపాల్ సుధాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఉపాద్యాయ వృత్తికి గొప్ప గౌరవం కలదు. గురు శిష్యుల బంధం మహెూన్నతమైనది. సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్ నుంచి వైస్ చాన్సులర్ గా , స్వాతంత్రోద్యమ నేతగా , రష్యా దేశానికి విదేశీ రాయబారిగా సమర్ధవంతంగా విధులు నిర్వహించారన్నారు .విద్యార్థులు దేశ భవిష్యత్తు నిర్మాతలని, నవ సమాజ నిర్మాణ కర్తలని విద్యా , విజ్ఞానం ,చదువు, సంస్కారం, క్రమశిక్షణ , దేశభక్తిని విద్యార్థుల్లో కల్గించి వాళ్ళ సర్వతో ముఖాభిద్దికి జీవితాన్ని అంకితం చేసేవారే గురువులని సుధాకర్ సార్ ,రామిరెడ్డి పేర్కొన్నారు.కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని లెక్చరర్ గా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తు పేదంటి విద్యార్థులకు స్టేట్ లేవల్ ర్యాంకులు తెప్పించి గవర్నమెంట్ కళాశాల అధ్యాపకులను సుధాకర్ అభినందించారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల అధ్యాపకులను శాలువా, మెమొంటో ఘనంగా సన్మానించారు.కళాశాల అధ్యాపకులు వేణయ్య సార్ , సదానందం గౌడు, రమాకాంత్, మల్లేష్, పరుషరాం,శ్రీనివాస్ ,జుబేర్,మల్లికార్జున్ , అలీజీ , గిరిబాబు ,లక్ష్మీ కాంత్ సాగర్ , నర్సిములు, లక్ష్మయ్య ,పాల్గొన్నారు .

## ఉపాధి హామీ కూలీల మండల కమిటీ ఎన్నిక



మాడ్గుల ఆగష్టు 05 (నిజం న్యూస్ ):మాడ్గుల మండల ఉపాధి హామీ కూలీల నూతన కమిటీని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు కందుకూరి జగన్,పి అంజయ్య ల ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని మండల కేంద్రంలోని ఉపాధి హామీ భవనంలో జరిగిన సమావేశంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు వారు తెలిపారు.అధ్యక్షుడిగా ఎస్ డి పాష, ఉపాధ్యక్షుడిగా యాదగిరి కార్యదర్శిగా ఏర్పుల దేవయ్య,సహాయ కార్యదర్శిగా సైదమ్మ,కమిటీ సభ్యులు మౌనిక, సునీత, మల్లేష్, యాదగిరి,శంకర్,సాగర్,రాజు వీరితో పాటు మండలంలోని ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

**- రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్.**



మహేశ్వరం, సెప్టెంబర్ 5 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రేమ్ రాజు యాదవ్ అన్నారు. గురువారం మన్ సాన్ పల్లి చౌరస్తాలో జరిగిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి పార్టీ దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తుందని ఆయన తెలిపారు. జాతీయ స్థాయిలో 2024 సెప్టెంబర్ 2న ప్రధాని నరేంద్ర మోడీ సభ్యత్వం కార్యక్రమంతో ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. లోక్ సభ ఎన్నికల తర్వాత ప్రజల వద్దకు ప్రతి ఒక్క నాయకుడు వెళ్లి సభ్యత్వం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. బిజెపి పార్టీ ఆరు సంవత్సరాలకొకసారి సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకుంటూ కొత్త సభ్యులను చేర్చుకుంటారని ఆయన తెలిపారు. పార్టీ కోసం దేశం కోసం ఆసక్తి గల యువకులను ప్రాథమిక సభ్యత్వం తీసుకునే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన చెప్పారు. ఒక్కొక్క బూతు నుండి 200 మంది సభ్యులుగా సభ్యత్వం చేపించే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వం ఇన్చార్జి అయిల్ల యాదయ్య గౌడ్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి.యాదీష్, కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసాని వెంకటేష్ గౌడ్, గిరిజన మోర్చా నాయకుడు దేశా నాయక్, యువ మోర్చా కార్యవర్గ సభ్యుడు కాసాని శ్రీనివాస్ గౌడ్, నందీశ్వర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, మంత్రిముత్యం, సామయ్య, మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్, సుదర్శన్, మనోహర్, శ్రీధర్ రెడ్డి, గోపాల్, రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## వేముల నర్వ గ్రామంలో పోషకాహార వారోత్సవాలు



కేశంపేట సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలో వేముల నర్వ అంగన్వాడీ 1 సెంటర్ పోషకాహార వారోత్సవాలు వేములనర్వ లోని అంగన్వాడీ లో పోషణ సంబరాలను జరుపుకున్నారు. అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ పోషకాహార లేమితో ఎవరు బాధపడవద్దని, సరైన పోషకాలను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు,అంగన్వాడీ టీచర్ భారతమ్మ,సహాయకురాలు శ్రీలత,పంచాయితీ సెక్రటరీ లక్ష్మి ప్రసన్న, ఏ ఎన్ ఎం గున్నమ్మ, ఆశ వర్కర్ లు సంతోష,అనురాధ పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



మహేశ్వరం, సెప్టెంబర్ 5 నిజం, న్యూస్ ప్రతినిధి: ఒక వ్యక్తి అదృష్టమైన సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వరాల ప్రకారం.. కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన కుమ్మరి తరుణ్ తండ్రి సీనయ్య వయసు 22 సంవత్సరాలు. ఆగస్టు నెల 31న తన ఇంటి వద్ద నుండి బయలుదేరి తిరిగి రాలేదు. బంధువుల దగ్గర ఇరుగుపొరుగున ఎంత వెతికిన ఫలితం లేకపోవడంతో మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇతర వివరాలకు 8712 6623 68, 8712 6626 84, 87126624 07 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

**- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



చేవెళ్ల, సెప్టెంబర్ 05 (నిజం న్యూస్) :సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు జ్ఞానమనే పునాది వేసి వారిని దేశానికి, సమాజానికి ఉపయోగపడే గొప్ప భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలోని రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గురుపూజా దినోత్సవంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం – 2023 అవార్డులను ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ శశాంక్, జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. టీచర్లు తమ పిల్లల కంటే కూడా విద్యార్థుల భవిష్యత్తు పట్ల చాలా శ్రద్ధ వహిస్తారని కొనియాడారు. ప్రతీ విద్యార్థి సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి గొప్ప ఉపాధ్యయునిలా తయారయ్యేలా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. అనంతరం చంద్రాయన్ పల్లి, జోగిపేట్, కొకాపేట్ పాఠశాలలో తమ సేవలను అందించి ప్రస్తుతం చేవేళ్ళ మండలం గుండాలలో పని చేస్తూ అవార్డును అందుకున్న ఆర్ కళావతి ఉపాధ్యాయురాలిని అభినందించారువిద్యతో పాటు స్థానిక శంకర్ పల్లి సేవాఫౌండేషన్ సహకారంతో ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయం అందించిందని ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం

**- మాజీ ప్రధాన ఆచార్యులు బాదం వెంకటేశ్వర్లు**

**- చదువు క్రమశిక్షణ దేశానికి రక్షణ కవచాలు..**

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 5 (నిజం న్యూస్)బీ విద్యతో పాటు సంస్కారం చాలా అవసరం అని.. అత్యున్నత విద్యార్హత కలిగిన ఒక సంస్కారహీన ప్రభుత్వద్యోగి రహస్యంగా ఉంచాల్సిన దేశ రహస్యాలను విదేశాలకు తెలియజేసినాడని శిశు మందిర్ మాజీ ప్రధాన ఆచార్యులు బాదం వెంకటేశ్వర్లు అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశం గురించిన ఆలోచన లేక తన కుటుంబసుఖాలకై స్వార్ధంతో ఇలా చేశాడు.. దీంతో సంస్కారం దేశభక్తి యొక్క ఆవశ్యకత మనకు విధితమౌతున్నాయి. చదువు క్రమశిక్షణ దేశానికి రక్షణ కవచాలు



### దేశాభివృద్ధికి మంచి ఉపాధ్యాయుని ఆవశ్యకత...

ఈరోజుల్లో తల్లిదండ్రులు తమ సంతానమును డాక్టర్లుగా.. ఇంజనీర్లుగా తయారు కావాలని భావిస్తున్నారు.విద్యార్థులలోనూ అదే భావనయున్నది.. దేశాభివృద్ధికి శాస్త్రవేత్తలు ఇంజనీర్లు డాక్టర్లు అవసరమని కొందరు ఆలోచిస్తే..మంచి పరిపాలకులుగా ఐఏఎస్ మరియు ఐపీఎస్,ఐఆర్ఎస్..బాధ్యతలలో ఉండాలని మరికొందరు ఆలోచిస్తున్నారు.దేశాభివృద్ధికి ఈ వృత్తులేనా సరిపోయేది మరి ఇంకేమైనా ఉపకరిస్తాయో మొదటి ప్రపంచ యుద్ధం ఘటనను పరిశీలిస్తే మనకు తెలుస్తది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత మనకు స్వాతంత్రము వస్తుందని ఆశించినాము.ఒక విలేఖరి మీకు స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ పదవిని చేపట్టగలరు అని తిలక్ నీ అడిగినాడు..స్వాతంత్రము కనుక వచ్చినట్లయితే డెక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ వారిచే నిర్వహింపబడు పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా చేరగలనంటారు.. అదేలా..పరిపాలన భారము చేపట్టవచ్చు కదా అన్న ప్రశ్నకు అనుభవజ్ఞులు ఉన్నారు. పరిపాలకులను తయారు చేసేది విద్యాలయములే కనుక విద్యార్థులను రూపుదిద్దగలనంటారు.దేశంలో స్థితులు క్షీణిస్తున్న రోజుల్లో దేశ భవిష్యత్తును బాగుపరిచేది విద్యా రంగమే కాబట్టి దేశాభివృద్ధికి మంచి ఉపాధ్యాయుని ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.రాబోయే తరానికి కావలసిన వ్యక్తులను తయారు చేయు బాధ్యత ఆచార్యులది

శక్తి విహీనమైన అసమర్థులైన వ్యక్తుల తయారీ కాదు..నేటి సమాజానికి కావలసింది వ్యక్తి అభిరుచిని పరిశీలించి వ్యక్తిని నిర్మాణం గావించాలి..తల్లి కబుర్లతో పసివారికి అన్నం తినిపించి స్నానం చేయించి క్రమశిక్షణతో పెంచుతుంది.. అలాగే ఉపాధ్యాయుడు రకరకాల విజ్ఞాన కబుర్లతో విద్యార్థులకు పరిజ్ఞానాన్ని అందజేయాలి.. నేడు అల్లరి పిల్లవాని చూసి ఏ కన్నతల్లి బిడ్డరా వీడు అనడానికి బదులుగా వీడు ఎవరి విద్యార్థి అని సమాజం అంటున్నది.

### మానవ జీవితానికి పాఠశాలే పునాది...

మానవ జీవితానికి పునాది వేసేది పాఠశాలలేనని విద్యావంతులు ఎక్కడికి వెళ్లినా పూజింపబడతారని తల్లిదండ్రులు క్రమశిక్షణ పాటిస్తూ తమ పిల్లలకు అలవార్చాలని..చీకటి నుంచి వెలుగులోకి మన జీవితాన్ని నడిపించేది కేవలం విద్యేనని పదవులు శాశ్వతం కాదు జీవితం విలువలే ముఖ్యం వ్యక్తిగత గౌరవం పొందేలా జీవితాన్ని మలుచుకోవాలి విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే గురువులకు నిజమైన సంతోషమన్నారు.

విద్య ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుంది...ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పు లపై ఎప్పటికప్పుడు విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని సాధన దిశగా కృషి చేయాలని అన్నారు.

### దేశభక్తి విద్యార్థులలో ఏ విధంగా నిర్మాణం చేయాలి...

జపాన్లో ప్రతి పౌరుడు దేశభక్తుడే.. అవమానంగ తమ దేశాన్ని గూర్చి ఎవరైనా మాట్లాడితే సహించరు.. ఒకసారి స్వామి రామతీర్థ జపాన్ కు వెడతాడు..మధ్యలో ఒక స్టేషన్లో దిగి అరటి పండ్లకు వెతుకుతాడు..అచట దొరకవు. ఎదురుగానున్న జపాన్ యువకుడు ఫలములను తెచ్చి ఇచ్చి స్వామి రామతీర్థ ఇచ్చు డబ్బులు తీసుకొనకుండా జపాన్ దేశంలో ఫలములు దొరకవని మీ దేశంలో చెప్పవద్దంటాడు.

### ఉపాధ్యాయునికి జవాబుదారితనం...

పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులకు జవాబుదారితనం పెరగాలన్నారు. కంప్యూటర్ యుగంలో పోటీ అనేది సహజమని విద్యార్థులు దానిని ఆరోగ్యకరంగా తీసుకొని ప్రతిభను చాటుతారు..పోటీని ఎదుర్కోవాలని సాధన తో పాటు లక్ష్యంతో పాటు కృషితోడైతే గమ్యాన్ని సులభంగా అందుకోవచ్చునారు.

### ఉపాధ్యాయులది మహోన్నతమైన బాధ్యత ....

భారత పునర్నిర్మాణంలో ఉపాధ్యాయులదే గొప్పనైన పాత్ర చిన్నారులను తీర్చిదిద్దే కార్యాచరణ క్రమం ఇంట్లో తల్లిదండ్రుల నుంచి పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి ప్రారంభమై చివరికి వారు రాజకీయ పరిపాలన తదితర రంగాల్లో మానవీయ దృక్పథంతో విధులను నిర్వహించడం ప్రతిఫలించాలి.. ఎందరో విద్యార్థులు రాజకీయాల్లో సచివాలయాల్లో విద్యారంగంలో బ్యాంకులలో ఇన్సూరెన్స్ కార్యాలయాల్లో ఇతర ఉపాధి రంగాల్లో ప్రాతినిత్యం వహిస్తారు.. ఒకవేళ వారు స్వార్థపరులుగా మారినట్లయితే వారికి విలువలతో కూడిన విద్య బోధించలేదని అర్థం.ఉపాధ్యాయులు ఒక సాధారణ ఉద్యోగుల కాకుండా బృహత్తరమైన జాతి నిర్మాణ బాధ్యతను నిర్వహిస్తున్నామని గుర్తించుకోవాలి విద్య మనిషిని మనిషిగా మారుస్తుంది.

### క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవాలి...

క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యాన్ని చేరుకోవడం కష్టం కాదని ప్రతి చిన్న విషయానికి కృంగిపోవద్దన్నారు..పాజిటివ్ థింకింగ్ తో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. వృత్తిపరమైన ఇబ్బందులు అన్ని స్థాయిలో ఉంటాయని వాటిని అధిగమించడమే పనిగా పెట్టుకోకుండా లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని చదివే జీవితాలను మారుస్తుందని.. విద్యార్థులు పట్టుదలతో చదువుతే భవిష్యత్తు ఉంటుందని ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక పిల్లలకు ఎక్కువగా నాలెడ్జ్ వచ్చిందని టెక్నాలజీలో మనం స్ట్రాంగ్ గా ఉన్నామని అమెరికాలో ఉండే పిల్లలకంటే ఇండియాలోని పిల్లలు ఇంగ్లీష్ బాగా మాట్లాడుతున్నారని విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవాలని పరీక్ష సమయంలో ప్రతి ఒక్కరిలోను టెన్షన్ ఉంటుంది భయపడటం వల్ల అప్పటివరకు చదివిన అంశాలన్నీ మర్చిపోతారు. పరీక్షలను గేమ్ లా ఒక ఆటలా తీసుకోవాలి సబ్జెక్టును అవగాహన చేసుకుని చదివితే బాగా గుర్తుంటుంది తల్లిదండ్రులు స్నేహితులుగా మారాలి. చాలామంది తల్లిదండ్రులు ర్యాంకుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి పెంచుతుంటారని ఇది పిల్లలకి ఏమాత్రం శ్రేయస్కరం కాదని మానసిక శారీరిక విశ్రాంతి కల్పించాలని సమయానికి సరైన ఆహారం అందివ్వడంతో పాటు ఇంట్లో వారికి ఏకాగ్రతకు సంబంధించి ఇబ్బంది లేకుండా చూడాలని తోటి విద్యార్థులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పోల్చకూడదు

### పూర్వకాలంలో శిష్యుల వలన గురువులకు గౌరవం లభించేది...

పూర్వకాలంలో శిశువుల వలన గురువులకు గర్వం లభించేది. శ్రీరాముని వల్ల వశిష్టునికి.. శ్రీకృష్ణుని వల్ల సందీప్ నికి శివాజీ వాళ్ళ సమర్థ రామదాసు కు. చంద్రగుప్తిని వల్ల చాణుక్యునికి.. ఆచార్యుల ప్రవర్తన ఆదర్శప్రాయముగా ఉండాలివిద్యార్థులను పెడదారి పట్టించేదిగా ఉండరాదు..వ్యక్తుల్లో సంస్కారము నింపేందుకు ప్రముఖకారకుడు ఆచార్యుడు ఆ తరువాత తల్లిదండ్రులు ఆచార్యుడు తన ప్రబోధము ద్వారా ప్రవర్తన ద్వారా విద్యార్థులలో సుగుణ సంపతిని కలగజేయాలి.నీతి నిజాయితీ దేశభక్తి దైవభక్తి విద్యార్థులలో కలిగింపజేయాలి..అప్పుడే ఆచార్యుడు భావితరాలను తీర్చిదిద్దే వ్యవస్థను రూపొందించిన వాడవుతాడు. మనం ఒక పవిత్రమైన వృత్తిలో ప్రవేశించినాము..కనుక చక్కని భావాలను విద్యార్థులలో ప్రవేశపెట్టి సుయోగ్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆచార్యులపై ఉన్నది.

### ఉపాధ్యాయునికి చక్కటి గుర్తింపు..

సమాజాన్ని సరైన పద్ధతిలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఇందులో ముఖ్యంగా ఉపాధ్యాయుని పాత్ర చాలా కీలకమన్నారు.ఆచార్యుడు అందరికీ మార్గదర్శకంగా ప్రతిరోజు కొత్త విషయాలను తన తరగతి గదిలోని విద్యార్థులకు బోధించాలన్నారు.విద్యార్థులను జాతీయ భావాలను జోడించి దేశభక్తి వైపు మంచి ఆదర్శవంతమైన పౌరుడిగా సమాజానికి సమాజ అభివృద్ధికి తోడ్పడే విధంగా నిర్మాణం చేయాలన్నారు.సమాజంలో మంచి సంబంధాలు కలిగి ఉండడం ద్వారా చక్కటి గౌరవం గుర్తింపు లభిస్తుందన్నారు ఉపాధ్యాయులకు.

### కేజీ టు పీజీ వరకు సైకాలజీ ఉండాలి...

మారుతున్న కాలంలో మానసిక సమస్యలు కూడా అధికమవుతున్నాయి యువకులు ఆత్మహత్యలు చేసుకుంటూ తల్లిదండ్రులకు కడుపుకోత విధిస్తున్నారు తెలిసి తెలియక వయస్సులో అరాచకాలకు పాల్పడుతున్నారు.ఇలాంటి వాటిని ఎరికట్టేందుకు పిల్లల్లో మానసిక పరివర్తన పెంపొందించేందుకు కేజీ నుంచి పీజీ వరకు సైకాలజీ అవగాహన కల్పించాలిఉత్తమ ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయుల్లో సృజనాత్మకత నమ్మకం పరస్పర సహకారంతో పనిచేసే అలవాటు ఉండేవారు ఉత్తమ ఉపాధ్యాయులుగా మారడానికి అవకాశం ఉంటుందన్నారు సమాజంలో విద్యార్థుల మార్పునకు ఉపాధ్యాయులు కారకులుగా మారాలి అన్నారు సమాజంలో అందరూ గౌరవించే వృత్తులలో మొదటిది అధ్యాపక అధ్యాపకవృతే వృత్తికి న్యాయం చేసేందుకు నిత్యం కృషి అవసరము

### లక్ష్యం ఏర్పరచుకుంటేనే పురోగతి...

ప్రతి విద్యార్థికి నిర్దేశిత లక్ష్యం అవసరమని చదువుతోపాటు వ్యక్తిత్వం కూడా అవసరమన్నారు.ప్రతి విద్యార్థి నిర్దేశిత లక్ష్యం నిర్ణయించుకున్నప్పుడే జీవితంలో రాణించగలుగుతున్నారు. చదువులో రాణించాలంటే ఏకాగ్రత పట్టుదల అవసరమని అందుకు అనుగుణంగా వ్యాయామము ధ్యానం ఆసనాలు అలవాటు చేసుకోవాలన్నారు. మాతృభాషతోపాటు ఆంగ్లంలోనూ పట్టు సాధించాలన్నారు గెలుపు ఓటములు సర్వసాధారణమని ప్రతి ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు సమయం చాలా విలువైనది వృధా చేసుకోకూడదు అన్నారు చదువుతోపాటు వ్యక్తిత్వానికి తోడ్పడి ఇతర అంశాల్లో శిక్షణ పొందాలన్నారు.

### గురువులకు నిజమైన సంతోషము...

ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులకు జవాబుదారితనం పెరగాలన్నారు. కంప్యూటర్ యుగంలో పోటీ అనేది సహజమని విద్యార్థులు దానిని ఆరోగ్యకరంగా తీసుకొని ప్రతిభను చాటాలి పోటీని ఎదుర్కోవాలని లక్ష్యంతో పాటు కృషితోడైతే గమ్యాన్ని సులభంగా అందుకోవచ్చన్నారు.వ్యక్తిగత గౌరవం పొందేలా జీవితాన్ని మలుచుకోవాలి విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే గురువులకు నిజమైన సంతోషము.

## వినాయక ఉత్సవాలలో డీజే లకు అనుమతి లేదు

**- ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోండి.**

**- మహేశ్వరం ఎసిపి లక్ష్మీకాంత్ రెడ్డి.**

మహేశ్వరం, సెప్టెంబర్ 5 నిజం, న్యూస్ ప్రతినిధి:వినాయక మండపాల్లో డీజే లకు అనుమతులు లేవని ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని మహేశ్వరం డివిజన్ ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలోని వత్తుల రఘుపతి కాంప్లెక్స్ లో మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ యువజన సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి వినాయక ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎసిపి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక భావనతో వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. 15 ఫీట్లు ఆ పైన ఉన్న విగ్రహాలకు సంబంధించిన నిమజ్జనం సమాచారాన్ని పోలీసులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. వినాయక మండపాల వద్దకు ప్రత్యేక పూజల కోసం విఐపి అధికారులు ఎవరైనా వస్తే ముందుగానే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. వినాయక మండపాలలో కచ్చితంగా రాత్రి సమయంలో ఇద్దరు లేదా నలుగురు ఖచ్చితంగా ఉండి ఎ లాంటి అపాయాలు జరగకుండా పర్యవేక్షించాలని ఆయన చెప్పారు. అనుమతి లేకుండా డీజే లు పెట్టి భారీ శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రధాన రహదారులపై పెట్టే విగ్రహాల



నిర్వాహకులు వాహనాదారులకు, ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత నిర్వాహకులదేనని ఆయన సూచించారు. గణేష్ మండప నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకొని పోలీసులకు సహకరించాలని ఆయన చెప్పారు. ఆన్ లైన్ లో మండప వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ పోర్టల్ . టీఎస్ పోలీస్ . జి ఓ వి. ఇన్ అనే లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. నిర్వాహకులకు ఎలాంటి సందేహాలు ఉన్న స్థానిక పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శైలజ రెడ్డి, ఎస్ఐ వెంకటరెడ్డి, ఎక్సైజ్ సీఐ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, దేవేందర్ నాయక్ యువకులు పాల్గొన్నారు.

## జల్ పల్లిని ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే గత పాలకులు వాడుకున్నారు

**- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, సెప్టెంబర్ 5 నిజం, న్యూస్ ప్రతినిధి:మహానగరాన్ని గత పాలకులు మాయ చేశారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జల్ పల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరానికి దగ్గర ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీని ఓటుబ్యాంక్ రాజకీయాల కోసమే గత పాలకులు వాడుకున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆయన మండిపడ్డారు.మురికి కంపుతో దోమలు, దుర్వాసనతో బాధపడుతున్నామని కిచ్చెన్న కు మహిళలు ఫిర్యాదు చేశారు. డ్రైనేజీ వ్యవస్థను బాగుచేశాక రోడ్లు వేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కౌన్సెలర్ బుడమల యాదగిరి, యూసుప్ ఖాద్రీ, నవీన్ గౌడ్, యూసూప్ పటేల్, మస్నా రవి, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



పటాన్ చెరు సెప్టెంబర్ 5(నిజం చెపుతాం) ఉపాధ్యాయ దినోత్సవం భారతదేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈ రోజు సెలవుదినం కాదు. ఉత్సవం జరుపుకొనవలసిన దినం. పాఠశాలలు యధావిధిగా జరిగి, ఉత్సవాలు జరుపుకుంటాయి. ఈ రోజున ఉపాధ్యాయులకు జాతీయ, రాష్ట్రీయ, జిల్లా స్థాయిలలో పురస్కారాలు, గౌరవసత్కారాలు జరుగుతాయి.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్నంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని 75 మంది ఉపాధ్యాయులకు సన్మానించిన యువ నాయకుడు మాధురి పృథ్వీరాజ్. ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పటాన్ చెరు జిహెచ్ఎంసి పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు అమరేందర్, జంగులు , ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు పాటు ఎం.డి.ఆర్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, టీచర్లు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



పటాన్ చెరు సెప్టెంబర్ 5(నిజం చెపుతాం) డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురష్కరించుకుని దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారనే విషయం తెలిసిందే. భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. 'ఆచార్యదేవోభవ' అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తాం. నిజం చెప్పుకోవాలంటే.. మన తల్లిదండ్రుల కంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసనడంలో ఎలాంటి సందేహం లేదు. మన తెలివితేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తిగా తెలుస్తుంది. చదువు మీద శ్రద్ధ తగ్గినట్లనిపించినా.. మనసు పక్కదారి పట్టినట్టు గుర్తించినా దండిస్తారు. సరైన దారిలో నడిపిస్తారు. అందుకే గురువును మించిన దైవం లేదంటారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకున్న యువకులు. యువకులు అందరూ కలిసి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. యువకులు మాట్లాడుతూ "ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు! మీ జ్ఞానం, అంకితభావం మరియు దయ ప్రతిరోజూ మాకు స్ఫూర్తినిస్తాయి. మా జీవితాల్లో మార్గదర్శకంగా ఉన్నందుకు ధన్యవాదాలు." బి.ఎస్.కె యువసేన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,గోపాల్, రఘు, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కట్టం సాయి కుటుంబాన్ని పరామర్శించిన పాయం వెంకటేశ్వర్లు

### - కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక సెప్టెంబర్ 05(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కట్టం సాయి 30వ తారీకు నాడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినారు ఈ విషయం తెలుసుకుని ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి సాయి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయాన్ని అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం కు యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సాంబాయిగూడెం పేరంటాల చెరువు అలుగు చప్టా తాత్కాలిక మరమ్మత్తులు చేయాలి

### - సాంబాయిగూడెం -పగిడేరు గ్రామాల మధ్య రాకపోకలు పునరుద్ధరించాలిలి
### - చప్టా దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేసిసమస్యపునరావృతంకాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలిలి



పినపాక సెప్టెంబర్ 05(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఆర్. మధుసూదన్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ న భ్యులు. సాంబాయిగూడెం పేరంటాల చెరువు అలుగు చప్టా తాత్కాలిక మరమ్మత్తులు చేసి, సాంబాయిగూడెం పగిడేరు గ్రామాల మధ్య రాకపోకలను పునరుద్ధరించాలని,చప్టా దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేసి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజా పందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం తెగిపోయిన ప్రాంతాన్ని సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పేరంటాల చెరువు అలుగు వరద ప్రవాహానికి అక్కడ నిర్మించినటువంటి చప్టా కొట్టుకపోయి సాంబాయిగూడెం, పగిడేరు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. చప్టా దగ్గర తాత్కాలిక మరమ్మత్తులు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని అధికారులను కోరారు. ఇలాంటి సమస్య ప్రతిసారి ఏర్పడుతుందన్నారు. చప్టా దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేసి సమస్య పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అశ్వాపురం మండలం లో మాజీ ఎం ఎల్ ఎ, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా పర్యటన

### - తుఫాన్ వర్షలకు తీవ్ర నష్టం మిగిల్సిన వివిధ గ్రామ పంచాయతీ లను సందర్శించి మాజీ ఎం ఎల్ ఎ రేగా కాంతారావు



పినపాక సెప్టెంబర్ 05(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇటీవల తీవ్ర నష్టం మిగిల్చిన తుఫాను ప్రభావిత ప్రాంతాలను అనగా ఈరోజు అశ్వాపురం మండలంలోని వివిధ గ్రామపంచాయతీ తోపాటు గొందిగూడెం ఎలకలగూడెం గ్రామపంచాయతీని కూడా సందర్శించడం జరిగినది. నిరాశ్రయులైన వారికి అలాగే నష్టం వాటిల్లిన వారికి కేటీఆర్ సార్ తో మాట్లాడు తగు ఆర్థిక సాయం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ తరఫున హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం కు బి ఆర్ ఎస్ మండల నాయకులు జాలే రామకృష్ణ రెడ్డి మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ సాదు నరసింహరావుయూత్ ప్రెసిడెంట్ గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా ఉపాద్యాయ దినోత్సవ వేడుకలు



భద్రాచలం సెప్టెంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలంవట్టణంలో గురువారం స్థానిక రాఘవ నిలయం నందుడా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు దారా బాలాజీ రావు ఆద్వర్యం లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కెవిఎస్.మూర్తి,(కొర్రాజుల గుట్ట స్కూల్) పి .లక్ష్మి (గర్ల్స్ హై స్కూల్) ఏ.నాగేశ్వరరావు (నరసాపురం హై స్కూల్) ఆర్. వెంకట స్వామి రిటైర్డ్ టీచర్(గర్ల్స్ హై స్కూల్) ఏ. శ్రీనివాసరావు (మల్లెలమడుగు హై స్కూల్) పి.వీర స్వాతి (ప్రగతి సారపాక) కె .జ్యోష్ణ ( సెయింట్ పాల్ స్కూల్)జి.స్వప్న ప్రియ ( కోమల హైస్కూల్) కె.సృజన (రూప స్కూల్) జె.విజయ రత్నకుమారి( జ్యోతి హైస్కూల్)ఉపాద్యాయు లను సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సెక్రటరీ నూకల విద్యా సాగర్, ట్రెజరర్ వందవాసు శ్రీనివాసరావు,ఇమ్మీడియాట్ పాస్ట్ ప్రెసిడెంట్ పచ్చి నీలం మహాలక్ష్మి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవి కుమార్,పాస్ట్ ప్రెసిడెంట్స్ మొట్కూరి వీరయ్య, యశోద రాంబాబు, మహమ్మద్ రఫీ,జి.నాగేశ్వర్ రావు, ప.మునికేశవరావు,కాటుకూరి.ప్రభాకర్ గుప్త,కోటా మదుసూధన్ రావు,ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్,చలపతి రావు శ్రీధర్ రెడ్డి,హరి ప్రసన్న కుమార్, లకావత్ వెంకటేశ్వర్లు,ఎండూరి వీరభద్రమ్, ఎస్.కె. పాషా, పి. బాలు మహేంద్ర,కొండవీటి సందీప్, మారం శ్రీనివాస రెడ్డి, పి.ఎల్.ఎన్ శేషు కుమార్,రోటరీ ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ దారా నళినీ లక్ష్మి, ట్రెజరర్ వి. లక్ష్మి పాల్గొని విజయవంతం ఉపాద్యాయు ల సేవల ను కొనియాడారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శనం చేసుకున్న.ఎంపీ కోరిక బలరాం నాయక్




భద్రాచలం సెప్టెంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోశ్రీసీతారామచంద్రస్వామివారినిదర్శనంచేసుకున్నవ ుహబూబాబాద్ఎంపీకోరికబలరాంనాయక్.దర్శనంఅనంతర ంగోదావరిముంపుప్రాంతాలనుఎంపీసందర్శించారు,వీరివెంట స్థానికఎమ్మెల్యేతెల్లంవెంకట్రావుఉన్నారు,అనంతరంక్యాంపుకా ర్యాలయంలో పోరిక బలరాం నాయక్ ప్రెస్ మీట్ నిర్వహించి, భద్రాచలం స్థానికంగా ఉన్న పనులను గుర్తించి, కరకట్ట ఎత్తు పెంచే విధంగా కృషి చేస్తాననిఅన్నారుపోలవరం ప్రాజెక్టుతో ముంపుకు గురవుతున్న కొన్ని గ్రామపంచాయతీలను కాపాడుకునే దిశలో.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి తో కలసినాలుగు వేలకోట్లురూపాయలు ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సి ఉన్న డబ్బును, కరకట్ట పటిష్టతకు ఉపయోగించి,భద్రాచల ప్రాంత ప్రజలకు సుభిక్షమైనపాలనకాంగ్రెస్పార్టీఆధ్వర్యంలోఅందించాలనిఅనా న్రు,భద్రాచలంముంపుకిగురవుతున్నపరిస్థితినిభవిష్యత్తులో ముంపుకి గురికాకుండా పోలవరం బ్యాక్ వాటర్ తో ఇబ్బంది లేకుండా పటిష్టమైన కార్యక్రమం చేపట్టాలని అన్నారుప్రతి సంవత్సరం స్లూయిజ్లు వల్ల గోదావరి పట్టణ ప్రవేశించడం స్థానికంగా చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఉండటంతోఅక్కడ స్థానిక ప్రజలకు ఎంపీ బలరాం నాయక్ విన్నవించడం జరిగింది. అలాగే భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లు విస్తరణ కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు, దీనికి30కోట్లరూపాయలుఅవసరమవుతుందనిఈఎంసి చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లి ,ఈ పనిని భద్రాచలం టు వెంకటాపురం వరకు రోడ్లు విస్తరణ చేసి రవాణాకు ఇబ్బంది లేకుండా చేయవలసింది బాధ్యత స్థానికంగా ఎంపీ ఎమ్మెల్యేలకు మాకు ఉందని వారు అన్నారు, అభివృద్ధి కార్యక్రమాలన్నీ తెలంగాణ రాష్ట్ర మంత్రి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి.దృష్టికి తీసుకెళ్లి,భద్రాచల అభివృద్ధికి, భద్రాచల సీతారామచంద్ర స్వామివారిని టెంపుల్ సిటీగా తీర్చిదిద్దే పనిలో ముందుంటానని ఎంపీ ఎమ్మెల్యేలు ప్రెస్మీట్లో వివరణ ఇచ్చారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి తాండ్ర నరసింహారావు, కురిచేటి శ్రీనివాసు అన్నం రామిరెడ్డి రాచ మల్ల రాము సరేలే నరేష్ వసంతాల రాజేశ్వరి తుమ్మల రాణి కుమారి బలుసు సతీష్ నవాబు దొడ్డిపట్ల కోటేష్ యూత్ కాంగ్రెస్ సుధీర్ చింతరాల చిన్ను, ఉబ్బా వేణు భజన సతీష్, మహమ్మద్ జిందా, ఉబ్బ వేణు కొంటిశెట్టి కృష్ణమూర్తి రత్నం రమాకాంత్ బంబోతుల రాజీవ్ చిత్తాడి రామకృష్ణ, భూక్యారంగా బత్తుల తిరుపతయ్య బండారు నాగేశ్వరరావు, అనీఫ్ గాంధీ తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆకలి అంటే గుర్తొచ్చేది అమ్మ

### - అమ్మ కూడా అన్నం పెట్టలేని కఠిన పరిస్థితుల్లో
### - నేనున్నా మిమ్ముల చూసి మనసు కదిలే
### - పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



( నిజం చెపుతాం ) సెప్టెంబర్ 5 పాలేరు,,మన్నేరు వరద ముంపునకు గురైన నాయుడుపేట జలగం నగర్ ఇందిరమ్మ కాలనీ దానవాయిగూడెం వద్ద ఖమ్మం వరద బాధితులకు కందాళ ఫౌండేషన్ ద్వారా అద్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పాలేరు నియోజకవర్గం మాజీ కందాళ ఉపేందర్ రెడ్డి ఖమ్మం రూరల్ బుధవారం సరకులు పంపే వాహనాలను జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. పాలేరు నియోజకవర్గంలో వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది.కందాళ ఉపేందర్ రెడ్డి పాలేరు నియోజకవర్గం ప్రజలకు సహాయం చేస్తూనే ఉంటా పదవి ఉన్నా లేకున్నా.మానవ సేవయే మాధవ సేవ అని అందురూ ముందుకు వచ్చి వరద బాధితుకు సహాయం చేస్తున్న మంచి వ్యక్తి మన కందాళ ఉపేందర్ రెడ్డి సహాయం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కల్పించాలని.రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుంది. ముగ్గురు ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఏమి చేయలేని పరిస్థితి మన పాలేరు నియోజకవర్గం లో నెలకొంది ముందుగా ప్రభుత్వం మేలుకుంటే మరింత ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండేది.బి ఆర్ ఎస్ ఎంఎల్ఏ లు ఎంపీ లు ఎంఎల్ సి ల నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నాం.మా తరహాలో బీజేపీ మిగతా నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలి. మేము వరద సహాయం చేయడానికి ఖమ్మం వెళ్తే మాపై దాడి చేసి కేసులు నమోదు చేస్తున్నారు.అక్కడి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మూ ఎత్తి పోశారు ఖమ్మం రూరల్. మంత్రుల తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరు.బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నా లేకున్నా మాకు వస్తున్న స్పందన ను చూసి ఓర్వలేకనే దాడులు చేస్తున్నారు.బాధితులకు అన్నం, నీళ్లు ఇవ్వలేక పోయారు, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం,ఇండ్లు నీళ్లలో మునిగి పోయిన వారికి రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలి, గృహలక్ష్మి కింద ఇండ్లు కొట్టకపోయిన వాళ్లకి ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని బి ఆర్ ఎస్ నాయకుడు భానోత్ ఆర్మీ రవి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు,

## సింగరేణి వైద్యశాలలో మెరుగైన వైద్యం అందజేయాలి

### - ఓసి 4 కార్మికుడు సూరపాక శ్రీనివాసరావు మృతిపై విచారణ చేపట్టాలి
### - సింగరేణి ప్రధాన ఆసుపత్రి అదనపు ముఖ్య వైద్యాధికారిణి ఎం ఉషకి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి వైద్యశాలలో మెరుగైన వైద్యం అందజేయాలని ఓసి 4 కార్మికుడు సూరపాక శ్రీనివాసరావు మృతిపై విచారణ చేపట్టాలని కోరుతూ సింగరేణి ప్రధాన ఆసుపత్రి అదనపు ముఖ్య వైద్యాధికారిణి ఎం. ఉషకి, మణుగూరు ఏరియా హాస్పిటల్ ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారికి వినతి పత్రాలు అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నె బాబురావు విలేకరులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా ఆసుపత్రిలో 27 ఆగస్టు 2024 తేదీన మధ్యాహ్నం సమయంలో సురపాక శ్రీనివాసరావు వయసు 55 జ్వరంతో హాస్పిటల్లో అడ్మిట్ కాగా రాత్రి 12 గంటల సమయంలో కొత్తగూడెం రిఫర్ చేయడం జరిగిందని 29 ఆగస్టు 2024 సాయంత్రం కొత్తగూడెం నుండి ఖమ్మం సంకల్ప హాస్పిటల్ కు మరలా రిఫర్ చేయడం జరిగిందని. అక్కడ సూరిపాక శ్రీనివాస్ రావు కి సరైన వైద్యం అందించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందికి గురై మరణించాడని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారన్నారు, సింగరేణి మెయిన్ హాస్పిటల్ నుండి ప్రైవేట్ సంకల్ప హాస్పటల్ కు ఏ విధంగా రిఫర్ చేస్తారు చేస్తే హైదరాబాదు చేయాలనీ ఖమ్మం సంకల్ప హాస్పటల్ ఏ విధంగా రిఫర్ చేస్తారన్నది కుటుంబ సభ్యుల మరియు మణుగూరు కార్మికుల ప్రశ్న అని చీఫ్ మెడికల్ ఆఫీసర్ సంకల్ప హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడే సూరిపాక శ్రీనివాసరావుని అడ్మిట్ చేసుకోమని చెప్పారనీ. అక్కడ చేర్పించుకోక పోవడమే కాకుండా ఏ విషయం చెప్పకుండా ఆలస్యం చేశారని గవర్నమెంట్ హాస్పిటల్ కి పట్టుకుపోండని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని సీఎంఓ పైన కూడా ఆ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారన్నారు. ఇంతకుముందే మణుగూరులో కారు ఫైర్ ఆక్సిడెంట్ లో తీవ్ర గాయాలపాలై మృతి చెందిన మోహన్ రావు జ్యోత్స్న దంపతుల విషయంలో కూడా ఇప్పటికే సింగరేణి రిఫర్ చేస్తున్న కార్పొరేట్ మెడికల్ వైద్యంపై ఆరోపణలు ఉన్నాయనీ. శ్రీనివాస్ మరియు ఇంతకు ముందు రామ్మోహన్ దంపతులు చనిపోవడం బాధాకరం ఈ రెండు సంఘటనలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని వాస్తవాలు బహిర్గతం పరచాలని ఆయన కోరారు. ఎంత అనుకున్నా పోయిన ప్రాణం తిరిగి రాదని సింగరేణి లేదా సింగరేణి వైద్యశాల నుండి రిఫరల్ చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ వైద్యశాలల వైద్యంపై సమీక్షించాలని సింగరేణి ఉద్యోగులకు సింగరేణి వైద్యంపై భరోసా ఇవ్వాలని మనవి చేస్తున్నానన్నారు. ఈ విషయంపై సింగరేణి సీఎం డి ఎన్ బలరాం సీరియస్ గా తీసుకోవాలని కోరారు అలాగే మణుగూరు సింగరేణి ఏరియా హాస్పిటల్ లో వైద్య సేవలు మెరుగుపరచాలని వైద్యుల మరియు వైద్య సిబ్బంది ఖాళీలు భర్తీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం.. దుప్పట్లు పంపిణీ..



చర్ల సెప్టెంబర్ 5( నిజం న్యూస్ ) అటవీ ప్రాంత. బూరుగుపాడు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయుల కు శాలువతో సన్మానించి. వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్తు యాజమాన్యం గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..వేడుకలు

### - విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



చర్ల సెప్టెంబర్ 5( నిజం న్యూస్ ) సర్వేపల్లి రాధాకృష్ణ పురస్కరించుకొని మండలంలోని శ్రీ వాణి విద్యానికేతన్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు మైనేని పద్మజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజ అయ్యారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాల లతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనూ క్రీడల్లోనూ రాణించాలని సదువు నేర్పించిన గురువులకు దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులగా వేషధారణలు పలువురిని అలరించాయి అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు తో పాటు మరో ఉపాధ్యాయురాలిని చాలువతో సన్మానించారు.రచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు. ప్రశన్న పత్రాలు బహుమతులు అందజేశారు. ఆర్ ఐ వరలక్ష్మి.ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## డివిజనల్ కమిటీకి చెందిన ఆరుగురు మావోయిస్టుల మృతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఉదయం సుమారుగా 06.45 గంటలకు కరకగూడెం పోలీస్ స్టేషన్ కు వాయువ్య దిశలో ఐదు కిలోమీటర్ల దూరంలోని మోతే గ్రామం అటవీప్రాంతంలో సాధారణ పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు బలగాలకు మరియు నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.చట్టవిరుద్ధంగా ఆయుధాలు కలిగి ఉన్న నిషేధిత సిపిఐ మావోయిస్టులు పోలీసులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.కాల్పులను ఆపివేయాలని హెచ్చరించినా వారు ఆపకపోవడంతో ఆత్మరక్షణార్థం పోలీసులు కూడా తిరిగి కాల్పులు జరిపారు. నిషేధిత సిపిఐ మావోయిస్టుల నుండి కాల్పులు ఆగిన అనంతరం అట్టి ప్రాంతాన్ని పోలీసులు సోదా చేయడం జరిగింది. ఇట్టి సోదాలలో ఆలివ్ గ్రీన్ దుస్తులను ధరించిన 06 మృతదేహాలను గుర్తించడం జరిగింది.ఘటనా స్థలంలో లభించిన 06 మృతదేహాలకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనా స్థలం నుండి పోలీసు వారు స్వాధీనపరుచుకున్న సామాగ్రిఏకే -47 ఆయుధాలు - 02ఎస్ ఎల్ ఆర్ ఆయుధం - 01.303 రైఫిల్ - 01పిస్టల్ - 01 మరియు దాని మ్యాగ్జిన్ తో పాటు లైవ్ రౌండ్లు,కిట్ బ్యాగులు మరియు ఇతర సామాగ్రిని స్వాధీనపరుచుకోవడమైనది.

## ప్రభుత్వ సాయంతో పాటు మా సాయం కూడా...

### - ద్విచక్రవాహనం పై తిరుగుతూ వరద సహాయక చర్యలు పరిశీలన
### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మాట ఇస్తున్న మరవను

( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 5పాలేరు,,పాలేరు నియోజకవర్గంలోని వరద ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున తమ వంతు సాయం కూడా అందించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, జలగం నగర్, పెద్దతండా, కె.బి.ఆర్ నగర్, అభయటౌన్ షిప్, దానవాయిగూడెం, రామన్నపేట తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న వరద సహాయక చర్యలను ద్విచక్రవాహనం పై కలియతిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ముంపు బాధితులకు శుక్రవారం సాయంత్రం కల్లా రూ.10వేల వారి అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఇంటికి వరద సాయం అందజేస్తామని బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కట్టు బట్టలతో సహా అనేక కుటుంబాలు నష్టపోయాయన్నారు. మహిళలకు రెండు చీరలు, పురుషులకు రెండు లుంగీలతో పాటు రెండు టీ షార్ట్ లను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచులో ఉన్న గోపాలరావుపేట గ్రామ మారేడుబాక చెరువు ఆనకట్ట..

### - తక్షణమే సంరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రమాదం గురించి అధికారులకు తెలియజేసిన గోపాలరావుపేట కాంగ్రెస్ యువ నాయకుడు అచ్చ నవీన్..
### - వెంటనే ప్రమాద స్థలానికి హుటా హుటిగా చేరుకున్న మండల ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు..



పినపాక సెప్టెంబర్ 05(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రం గోపాలరావుపేట గ్రామ ప్రధాన చెరువు మారేడుబాక. గతరాత్రి భారీగా కురిసిన వర్షానికి అధిక వరద రావడంతో చెరువుకట్ట పైకి నీరు ఎక్కినది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మండల ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులకు సమాచారాన్ని తెలియచేసారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే అధికారులు చెరువు కట్ట దగ్గరకు చేరుకున్నారు....చెరువు మధ్యలో కట్ట ఒక మీటరు వరకు తక్కువ అవ్వడం కొట్టుకొని పోవడానికి ప్రధాన కారణం అని ప్రస్తుతానికి నీరు వెనక్కి తగ్గిన ఇవ్వాళా రాత్రి వర్షం కురిస్తే చెరువు తెగి పంట పొలాలు, మూడు గ్రామల ప్రజలకు తీరని నష్టాన్ని కల్గిస్తుందని అందువల్ల వెంటనే ఎత్తుగా మట్టి పోసి ఇసుక బస్తాలను ఎత్తుగా పేర్చి ఈ ప్రమాదం నుండి బయట వెయ్యాలని అచ్చ నవీన్ అధికారులను కోరారు.వెంటనే తాత్కాలిక మరమ్మత్తుల పనులు ప్రారంభించిన ఇరిగేషన్ శాఖ అధికారులు..